# ఉచిత సేవలు ప్రశంసానీయం

**- న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్**



**నంద్యాల హాస్పటల్, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:** పట్టణంలోని మధుమణి ఆస్పత్రిలో ఉచిత చెవి, ముక్కు, గొంతు శస్త్ర చికిత్సల శిబిరాన్ని రాష్ట్ర న్యాయశాఖ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. మంగళవారం డాక్టర్ మధుసూదనరావు 35 సంవత్సరాలుగా ప్రతి ఏడాది ఉచిత శిబిరం ద్వారా ఎంపిక చేసిన 100 మంది పేదలకు రూ.50 లక్షలు విలువ చేసే ఉచిత శస్త్ర చికిత్సలు చేయడం ప్రశంసానీయమని మంత్రి తెలిపారు. దేశంలో ఎక్కడ లేని విధంగా డాక్టర్.మధుసూదనరావు, డాక్టర్.నాగమణి, డాక్టర్.. మణిదీప్ లక్షల వ్యవయంతో ఉఇత చికిత్సలు చేయడం అభినంధనీయమని, కోట్లాది రూపాయలు విలువచేసే అత్యంత ఆధునిక పరికరాలతో నగరాలలోని కార్పోరేట్ స్థాయి వసతులతో ఆసుపత్రి ఏర్పాటు చేసి సాధారణ ప్రజానీయానికి అందుబాటులో వైద్యం అంధించడం విశేషమని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్.రవికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## టీడీపీ ప్రభుత్వంలోనే ఉల్లి రైతులకు న్యాయం

**- ఎమ్మెల్యే బీవీ**

**గోనెగండ్ల, సెప్టెంబరు, 2, ప్రభాతవార్త:** టీడీపీ ప్రభుత్వంలోనే గిట్టుబాటు ధర లేక దెబ్బతింటున్న ఉల్లి రైతులకు న్యాయం జరుగుతుందని ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి అన్నారు. మంగళవారం గోనెగండ్లలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఆయన పరిశీలించారు. సమస్యలను వైద్యురాలు రంగారవళిని అడిగి తెలుసుకున్నారు. సమస్యను సీఎం, ఆరోగ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి ఎంసీహెచ్ ఆసుపత్రిగా మార్చడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైసీపీ నాయకులు ఉల్లి రైతులపై కపట ప్రేమ వలకబోస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో ఎక్కడ యూరియా కొరత లేకుండా కూటమి ప్రభుత్వం రైతులకు సకాలంలో యూరియాను అందిస్తుందని యూరియాను అక్రమంగా నిల్వలు ఉంచిన వ్యాపారులపై ఉక్కుపాదం మోపిందన్నారు. పండిన ఉల్లి, వేరుశనగ, కంది, పత్తి పంటలకు గిట్టుబాటు ధర కల్పించేందుకు టీడీపీ ప్రయత్నిస్తుందని తెలిపారు. వైసీపీ అధినేత జగన్ స్వంత కార్యకర్తమీదనే కారు నడిపిన వ్యక్తి ఆయన రైతుల గురించి మాట్లాడటం దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంటుందన్నారు. జిల్లా జీవనాడి అయిన ఆర్డీఎస్‌ను సర్వనాశనం చేసిన ఘనత జగన్‌దే నని ఆయన గుర్తు చేశారు. ఉల్లి రైతులు గ్రేడింగ్ వల్ల నష్టపోతున్నట్లు సమాచారం ఉంది. కుళ్లిపోయిన, తడిసి ఉల్లి పంటను కొనడం లేదు. ఈ విసయంను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్లి తడిసిన ఉల్లి పంట రైతులకు కూడా న్యాయం జరిగే విధంగా చూస్తామన్నారు. ప్రస్తుతం ఉల్లి క్వింటం ధర రూ.1200 పలుకుతుందన్నారు.




# గుప్పుమంటున్న..గంజాయి..!

- గంజాయికి బానిసలు అవుతున్న యువత
- అవగాహన కల్పించడంకే పరిమితం అవుతున్న ఈగల్ టీమ్స్
- కంట్రోల్ చేయాలంటున్న జిల్లా అధికారులు
- ఈ ఏడాది జిల్లాలో 8 కేసులు నమోదు



**కర్నూలు జిల్లాలో గంజాయి ఘాటు.. తగ్గడం లేదు.. మాదకద్రవ్యాలను నిరోధించాలంటూ తరచుగా జిల్లా సమావేశాల్లో చెబుతూనే ఉన్నారు.. కానీ సదరు సమావేశాల ఫలితాలు ఎక్కడ కనిపించడం లేదు.. పోలీసులు సైతం గంజాయిపై మరింత దృష్టి సారించాల్సిన అవసరం ఉంది... జిల్లాలో గంజాయి రవాణానే కాక... గంజాయి పండించే స్థాయిలో అక్రమార్కులు ఉన్నారు. అలాంటి వారందరూ ఇప్పుడేం చేస్తున్నారు. ఏ అక్రమ మార్గాల్లో ముందుకెళ్తున్నారు.. వారిపై నిఘా ఉందా... రైల్వేస్టేషన్లు, బస్టాండ్లు, కొన్ని విద్యాసంస్థల వద్ద గాంజా ఉందనడాన్ని పోలీసులు కూడా కాదనలేరేమో... మరి గాంజా ఘాటు ఎప్పుడు తగ్గుతుంది..**

**కర్నూలు, సెప్టెంబర్ 02, ప్రభాతవార్త :** కర్నూలు జిల్లాలో గంజాయి రవాణా మాత్రమే కాక పంట పొలాల్లో అంతర పంటలుగా గంజాయిని సాగు చేసిన దాఖలాలు ఉన్నాయి. ఇలాంటి సంఘటనలపై పోలీసులు కేసులు కూడా నమోదు చేశారు. ఇక పంట సాగు మాట అలా ఉంచితే గంజా రవాణా కు కొన్ని ప్రాంతాలు పేరు మోశాయి. కర్నూలు నగర శివారులోని జోరాపురంలో చాలా పర్యాయాలు గంజాయి రవాణాకు సంబంధించిన వ్యక్తులను గుర్తించారు. తాజాగా అదే ప్రాంతంలోని పొలాల్లో గంజాను 3 టౌన్ పోలీసులు ధ్వంసం చేశారు. అదే క్రమంలో జిల్లాలోని వేరువేరు ప్రాంతాల్లో కూడా గంజాయి కేసులు తరచుగా నమోదయ్యాయి. అన్నింటిని మించి జిల్లాలో కొందరు రవాణా దారులు పోలీసు రికార్డులలో గుర్తింపు తెచ్చుకున్నారు. అందులో ఒక రవాణా దారుడు అయిన బ్రో అనే వ్యక్తి ఇప్పుడు ఏం చేస్తున్నాడు. ఇప్పటికీ సదరు బ్రో ఆధ్వర్యంలోనే జిల్లాలో గంజాయి రవాణా చేస్తున్నట్లు అనుమానాలు ఉన్నాయి. గతంలో జరిగిన సంఘటనలపై నిఘా గాని వాటి ఫాలోఅప్ గాని కనిపించడం లేదు. మాదకద్రవ్యాల నిర్మూలనకై ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడ్డ ఈగల్ బృందాలు జిల్లాలో పనిచేస్తున్నాయి. అయితే మాదకద్రవ్యాల వాడకం వల్ల వచ్చే దుష్పరిణామాలపై అవగాహనలు మాత్రమే కల్పిస్తున్నారు. నిఘా పెట్టడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో ఈగల్ టీమ్స్ పనిచేస్తున్నాయి. ఈగల్ టీమ్స్ చీఫ్ సీనియర్ ఐపీఎస్ అధికారి ఆకే రవి కృష్ణ జిల్లాకు తరచుగా వస్తున్నారు. ఈగల్ టీమ్ ల పనితీరును సమీక్షిస్తున్నారు. అయినప్పటికీ ఈగల్ టీమ్ ల ఆధ్వర్యంలో ఇప్పటివరకు కేసులు నమోదైన దాఖలాలు లేవు. కేవలం అవగాహన కార్యక్రమాలకే వారు పరిమితమయ్యారు.

జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జరుగుతున్న సమావేశంలో అన్ని ప్రభుత్వ విభాగాలు సమన్వయంతో జిల్లాలో మాదకద్రవ్యాలను నిర్మూలించాలని చెబుతున్నారు. ముఖ్యంగా పంట పొలాలకు సంబంధించి వ్యవసాయ శాఖ సహకరించాలంటున్నారు. రవాణాకు సంబంధించి ఇతర విభాగాలు సహకరించాలంటున్నారు. పోలీస్ శాఖ మరింత పకడ్బందీగా చర్యలు తీసుకోవాలంటున్నారు. ఆ సమావేశాల్లో మాట్లాడిన అంశాలు కార్యాచరణలో కనిపించడం లేదని విమర్శలు బాగా వినిపిస్తున్నాయి. ఎప్పటికప్పుడు పోలీసులు కేసుల వివరాలు ఇవ్వడం.. ఇతర ప్రభుత్వ విభాగాలను సహకరించాలని కోరడంతో సమావేశాలు పూర్తవుతున్నాయి. సమావేశాల ఫలితంగా గాంజాను గుర్తించిన దాఖలాలు... కేసులు నమోదైన దాఖలాలు లేవు. జిల్లాలో క్రిష్ణగిరి మండలం, గోనెగండ్ల మండలం, కర్నూలు మున్సిపల్ పరిధిలోని గతంలో గంజాయి పంటలను..


• వివరాలు 2లో


## విద్యార్థులకు నగదు పురస్కారాలు మంజూరు

**నంద్యాల టెక్కె, 02 సెప్టెంబర్, ప్రభాతవార్త:** చిన్న టేకూరు అకాడమికి విద్యార్థులు ఎంబీబీఎస లో సీట్లు సాధించారు. నంద్యాల జిల్లాకు చెందిన ఎస్.నితీష్ నాయక్, వి.ప్రణయ్‌బాబులు ఎంబీబీఎస్ సీట్లు సాధించడంతో వారు పుస్తకాలు కొనుగోలు చేసేందుకు నగదు పురస్కారాల కింద ఒక్కొక్కరికి లక్ష రూపాయల ఆర్థిక సాయాన్ని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మంజూరు చేశారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లో అకాడమి సిబ్బంది, విద్యార్థులు జిల్లా కలెక్టర్ రాజకుమారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా కలెక్టర్ విద్యార్థుల కృషిని, సాధించిన విజయాన్ని అభినందిస్తూ అకాడమి ప్రతి ఏటా సాధిస్తున్న ఐఐటీ, నీట్, ఎంబీబీఎస్ ఫలితాలను ప్రశంసించారు. గ్రామీణ విద్యార్థులు మరింత ఎత్తుకు చేరేందుకు ఈ విజయాలు ప్రేరణనిస్తాయని అన్నారు. జిల్లాలో నాణ్యమైన విద్యాభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈసంవత్సరం అకాడమీ మొత్తం 8ఎంబీబీఎస్ సీట్లు, ఆరు ఐఐటీ సీట్లు, 19నీట్ సీట్లు సాధించడం సిబ్బంది కృషి, పరిపాలన మార్గదర్శకత్వం మరియు విద్యార్థుల కఠోర శ్రమకు నిదర్శనమని కలెక్టర్ పేర్కొన్నారు.



## మధ్యాహ్న భోజనం.. పథకంలో నిర్లక్ష్యం..!

: పర్యవేక్షణ లేక నీరు కారుతున్న మధ్యాహ్న భోజన పథకం

: మెనూ పాటించకుండా వంటలు





**చిప్పగిరి, సెప్టెంబర్ 02 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించాలని అమలు చేస్తున్న డొక్కా మాణిక్యమ్మ మధ్యాహ్న భోజనం పథకంలో చిప్పగిరి మండలంలో విద్యార్థులకు సరిగా అందడం లేదు. మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం మెనూ ప్రకారం చింతపండు అన్నం, వేరుశెనగ చెట్నీ, గుడ్డు ఫ్రై లేదా ఉడికించిన గుడ్డు మరియు రాగి జావా అందించాల్సి ఉండగా కిచిడి అన్నం టమోటా రసం ఉడకబెట్టిన గుడ్డుతో సరిపెట్టారు. ఈ పాఠశాలలో వంట నిర్వాహకులే స్థానిక కళాశాలలో కూడా వంట నిర్వాహకులు అవడంతో పాఠశాలలో వండిన మెనూనే కళాశాల విద్యార్థులకు కూడా వడ్డిస్తున్నారు. భోజనంలో నిత్యం నాణ్యత లేకపోవడం వల్ల కొంతమంది విద్యార్థులు ఇంటి వద్ద నుండే భోజనం తెచ్చుకుంటున్నామని తీవ్రంగా అసంతృప్తిని వ్యక్తం చేశారు. పాఠశాలలో మొత్తం 570 మంది విద్యార్థులు హాజరు కాగా కేవలం 325 మంది మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న మధ్యాహ్న భోజనం చేయగా మిగిలిన విద్యార్థులు చాలామంది ఇళ్ల నుండి భోజనం తెచ్చుకుని తినడం చూస్తే మధ్యాహ్న భోజనంలో నాణ్యత ఏ విధంగా ఉందో అర్థం అవుతుంది. అదేవిధంగా ప్రభుత్వ కళాశాలలో 139 మంది విద్యార్థులు ఉండగా 74 మంది విద్యార్థులు హాజరై మధ్యాహ్న భోజనం చేశారు. పాఠశాలలో పనిచేయని మినరల్ వాటర్ ప్లాంట్ గత ప్రభుత్వంలో నాడు నేడు లో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటుచేసిన మినరల్ వాటర్ ప్లాంట్ గత రెండు సంవత్సరాలుగా పనిచేయడం లేదని విద్యార్థులు వాపోతున్నారు. పాఠశాలలో త్రాగడానికి సరిగా నీరు ఉండవని అందుకోసమే ఇంటి నుండి వాటర్ బాటిల్లను తెచ్చుకుంటున్నామన్నారు. ఒక విద్యార్థిని తెలిపిన ప్రకారం తాను నాలుగో తరగతి చదువుతున్నప్పుడు పని చేసిన వాటర్ ప్లాంట్, ఇప్పుడు నేను ఆరో తరగతి చదువుతున్న సరి కాలేదని తెలిపింది. అంతేకాకుండా పాఠశాలలో నీటి సమస్య అధికంగా ఉందని ఓ ఉపాధ్యాయుడి తెలపడం ఆశ్చర్యానికి గురిచేసింది. నిరుపయోగంగా టాయిలెట్స్..నీటి సమస్య ఉండడంతో టాయిలెట్స్ కు విద్యార్థినిలు ఆరు బయటకు వెళ్లాల్సిన వస్తుందని కొంతమంది విద్యార్థులు వాపోయారు. పాఠశాలలో సరిగా నీళ్లు ఉండవని, మధ్యాహ్నం భోజనం చేసిన అనంతరం ప్లేటు కడగడానికి కూడా నీరు సరిగా ఉండడం లేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, తమ గోడును అర్థం చేసుకొని, పాఠశాలలో నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని విద్యార్థులు కోరారు.



# ప్రశాంతవాతావరణంలో.. గణేష్ నిమజ్జనం

**: నిమజ్జనం రోజున నగరంలో ట్రాఫిక్ మళ్ళింపు.**

**: నిమజ్జనానికి 1,858 మంది పోలీసులతో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు .**

**: డ్రోన్, సిసికెమెరాలు, విడియో కెమెరాలతో చిత్రీకరణ.**

**కర్నూలు, సెప్టెంబర్ 02, ప్రభాతవార్త :** కర్నూలులో గణేష్ విగ్రహాల నిమజ్జనం సంధర్భంగా పోలీసుశాఖ కట్టుదిట్టమైన భారీ భద్రతా చర్యలు చేపట్టిందని, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకునేందుకు అవసరమైన అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నట్లు కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మంగళవారం తెలిపారు. బందోబస్తు విధులలో అడిషనల్ ఎస్పీలు, 12 మంది డిఎస్పీలు, 72 మంది సిఐలు మరియు ఆర్ ఐలు , 146 మంది ఎస్సైలు, 412 మంది ఎఎస్సై మరియు హెడ్ కానిస్టేబుల్స్ , 718 మంది పోలీసు కానిస్టేబుల్స్ , 14 ఎఆర్ సెక్షన్లు, 34 మంది మహిళా పోలీసులు, 17 స్పెషల్ పార్టీ పోలీసులు, 459 మంది హోంగార్డులను మొత్తం 1,858 పోలీసులను మోహరింపజేశామన్నారు. విగ్రహాల నిర్వహకులు సమయపాలన పాటిస్తూ విగ్రహాల ఊరేగింపుకు అవసరమైన వాహనాలను, క్రేన్ల ను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. నిమజ్జన సమయంలో కెసి కెనాల్ ఘాట్లు, కాలువలకు పిల్లలు, మహిళలను దూరంగా ఉంచాలన్నారు. కరెంటు తీగలు తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇతరుల మనోభావాలను గౌరవించాలన్నారు. అనుమానిత వస్తువులు గాని, వ్యక్తులు గాని తారసపడితే డయల్ 100 లేదా డయల్ 112 కు గాని, స్థానిక పోలీసులకు గాని ప్రజలు సమాచారం అందించాలన్నారు. కర్నూలు నగరంలో ట్రాఫిక్ మళ్ళింపు.. గణేష్ నిమజ్జనం సంధర్భంగా సెప్టెంబర్ 4 వ తేది గురువారం ఉదయం 10 గంటల నుంచి గణేష్ నిమజ్జన కార్యక్రమం పూర్తయ్యే వరకు నగరంలో ట్రాఫిక్ ను మళ్లించినట్లు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. 1) కర్నూలు ఆర్టీసి బస్టాండ్ నుండి గాయత్రి ఎస్టేట్ వరకు ఎటువంటి వాహనాలకు అనుమతి ఉండదు. 2) కర్నూలు ఆర్టీసి బస్టాండ్ నుండి ఆర్టీసి బస్సులు, ఇతర వాహనాలను బళ్ళారి చౌరస్తా మీదుగా గుత్తి పెట్రోల్ బంక్ , బిర్లా జంక్షన్ , సి. క్యాంపు మీదుగా నంద్యాల చెక్ పోస్టు వైపు వాహనాల రాక, పోకలు ఉంటాయి. 3) ఆత్మకూరు, నంద్యాల, నందికోట్కూరు, నంద్యాల చెక్ పోస్టు వైపు నుండి నగరంలోనికి వచ్చే వాహనాలు సి. క్యాంపు, బిర్లాగేట్ , గుత్తి పెట్రోల్ బంక్ నుండి బళ్ళారి చౌరస్తా మీదుగా కర్నూలు బస్టాండ్ కు చేరుకుంటాయి. 4) అనంతపురం, డోన్ నుండి వచ్చే వాహనాలు గుత్తి పెట్రోల్ బంకు, బళ్ళారి చౌరస్తా మీదుగా బస్టాండ్ చేరుకుంటాయి.



నిమజ్జనం పూర్తయిన తర్వాత నిమజ్జన వాహనాలు దేవనగర్ మీదుగా కృష్ణ నగర్ , కల్లూరు బ్రిడ్జి మీదుగా బయటకు వెళతాయి. జిల్లా ప్రజలు, మతపెద్దలు, రాజకీయ పార్టీలు, యువత , మిడియా కర్నూలు నిమజ్జన ఉత్సవ కార్యక్రమం ప్రశాంతంగా జరిగేందుకు సహాయ సహాకారాలు అందించాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ విజ్ఞప్తి చేశారు.

# స్కానింగ్ కేంద్రాలలో ప్రజల నుంచి.. నిలువు దోపిడి...!

**: నిర్వాహకులు చెప్పిన ఫీజు కడితే సరైన రిపోర్టు**

**: తక్కువ ఫీజు కడితే స్కానింగ్ ఎలా వస్తాదో తెలియదు**

**: విచ్చలవిడిగా.. మహిళ గర్బవతుల నుంచి వసూలు**

**: స్కానింగ్ కేంద్రాల నిర్వహకులపై చర్యలు ఎక్కడా..?**





**ఆత్మకూరు, ఆగష్టు31, ప్రభాతవార్త:** స్కానింగ్ కేంద్రాల నిర్వాహకులు ఆత్మకూరు పట్టణంలో ఇష్టారాజ్యంగా ప్రజల నుంచి నిలువు దోపిడి చేస్తూ అధిక ఫీజులకు పాల్పడుతున్న తీరుపై అటూ వైపు అధికార యంత్రాంగం కన్నెత్తి చూడడం లేదు. అడిగినంతా ఫీజు ఇస్తే స్కానింగ్ రిపోర్టు సక్రమంగా వస్తుంది. లేకపోతే స్కానింగ్‌లో డబ్బుకు తగినంత స్కానింగ్ ఇవ్వడం జరుగుతుందని బాధితులకు ముఖంపైనే చెబుతున్నారు. కాసుల కక్కుర్తి కోసం స్కానింగ్ కేంద్రాల నిర్వహకులపై చర్యలు తీసుకోవాల్సిన అధికార యంత్రాంగం కనుచూపు మేర కనిపంచడం లేదు. మా వైపు కన్నెత్తి చూసే దమ్ము అధికారులకు ఉందా అంటూ సా ్కనింగ్ కేంద్రాల నిర్వహకులు సవాల్ విసురుతున్నారు. గర్భవతి మహిళలు స్కానింగ్ కోసం వెళ్లితే వారి దగ్గర ముక్కుపిండి అధిక వసూలకు పాల్పడుతున్నారు. ఆత్మకూరు పట్టణంలో పేరుమోసిన స్కానింగ్ కేంద్రాలు ఎన్ని ఉన్నాయో అనేది ఇప్పటి వరకు అధికారులకు తెలియదు. అసలు ఈ స్కానింగ్ కేంద్రాలకు ప్రభుత్వం అనుమతులు ఇచ్చిందా లేక సొంతంగా స్కానింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసుకున్నారా అనే విషయం వైద్యఆరోగ్య శాఖ అధికారులు తనీఖీలు చేసి వాస్తవాలు వెలికి తీయాల్సిన పరిస్థితి ఆత్మకూరు పట్టణంలో నెలకొంది. స్కానింగ్ కావాలని అక్కడికి వెళ్లితే చెప్పినంత ఫీజు కట్టకపోతే స్కానింగ్ రిపోర్టులో మీకు ఏమిలేదని తప్పుడు రిపోర్టు ఇస్తున్నారనే ఆరోపణలు అధికంగా వినిపిస్తున్నాయి. సుదురా ప్రాంతాలకు వెళ్లలేని ప్రజలకు, రోగులకు స్కానింగ్ కేంద్రాలు అందుబాటులో ఉంచి స్కానింగ్ పేరుతో దోపిడిలకు పాల్పడుతున్న నిర్వహకులపై చర్యలు తీసుకోవడంలో ఆశాఖ అధికార యంత్రాంగం విఫలం మైందని చెప్పవచ్చు. ఇష్టారాజ్యంగా స్కానింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసుకోని వేలకు వేలు అక్రమ వసూలకు పాల్పడుతూ గంటల తరబడి స్కానింగ్ కేంద్రాల దగ్గర వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రాణపాయంతో కొట్టుమిటాడుతున్న కొందరు స్కానింగ్ కేంద్రాని సందరి ్శంచినప్పటికి అక్కడ మేము చెప్పందే స్కానింగ్ బయటకు రాదు అంటూ క్షత్రగాత్రులకు, గర్బణీలకు, ఇతర రోగాలకు ఈ స్కానింగ్ కేంద్రాలలో చేయాల్సి ఉంది. అయితే అధిక ఫీజులు వసూలు చేస్తున్న తీరుపై కొందరు స్కానింగ్ కేంద్రాల నిర్వహకులను ప్రశ్నించిన సరైన సమాదానం ఇవ్వడం లేదు. ఏదైన ఆపదలో ఉంది పేదరికంలో నలుగుతున్న స్కానింగ్ కేంద్రం వద్ద అధిక ఫీజులు కట్టలేక పోతే ఎవరైన స్కానింగ్ కేంద్రాల నిర్వహకులకు ఫోన్ చేసి చెబుతే అలాంటి బాధితులను భయభ్రాంతులకు గురి చేస్తూ మళ్లీ స్కానింగ్ కేంద్రానికి ఇతరుల నుంచి ఫోన్ వచ్చిందంటే నీ రిపోర్టు తారుమారుచేసే శక్తి మా దగ్గర ఉందని మహిళలకు చెబుతున్న తీరుపై కొందరు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆత్మకూరు ప్రాంతంలో స్కానింగ్ కేంద్రాల దోపిడిని అరికట్టాల్సిన అధికార యంత్రాంగం కనుచూపు మేర కనిపించకపోవడంతో స్కానింగ్ కేంద్రాల నిర్వహకులు ఇచ్చే నెల మాములు సక్రమంగా ముదుతున్నాయా అనే ప్రశ్న ప్రజలో నెలకొంది. ఏదిఏమైన్నప్పటికి ఆత్మకూరు పట్టణంలో జరుగుతున్న సాన్కింగ్ దోపిడిలను అధికార యంత్రాంగం నివారిస్తుందా లేక వారు ఇచ్చే మాములకు జోబులు నింపుకోని చూసిచూడన్నట్లు వదిలేస్తారా అనే విషయాని వేచి చూద్దాం.

## రైతుల నుండి మార్క్‌ఫెడ్ ద్వారా 4817 క్వింటాళ్ల ఉల్లి కొనుగోలు

**: రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ కమిషనర్ విజయ సునీత వెల్లడి**

**కర్నూలు అర్బన్ సెప్టెంబర్ 02 ప్రభాతవార్త :** ఉల్లి రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటోందని, కర్నూలు మార్కెట్ యార్డు లో రైతుల నుండి 4817 క్వింటాళ్ల ఉల్లిని మార్క్ ఫెడ్ ద్వారా క్వింటం రూ. 1200 లతో కొనుగోలు చేసినట్లు రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ కమిషనర్ విజయ సునీత తెలిపారు. కర్నూలు మార్కెట్ యార్డ్ లో కమిషనర్ అధికారులతో కలిసి పర్యటించారు.. అనంతరం అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఉల్లి రైతులు నష్టపోకుండా ఉద్యాన, మార్కెటింగ్ శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఆగస్టు మాసంలో కురిసిన అకాల వర్షాల వల్ల నష్టపోతున్న ఉల్లి రైతులను తక్షణమే ఆదుకోవాలని ముఖ్యమంత్రి ఉద్యాన, మార్కెటింగ్ శాఖ అధికారులను ఆదేశించారని తెలిపారు. ఆ మేరకు రాష్ట్ర ప్రభుత్వం క్వింటం రూ. 1200 లు మద్దతు ధర ప్రకటించి, ఉల్లి కొనుగోలుకు తగిన చర్యలు చేపట్టిందన్నారు. ఇందులో భాగంగా ఆదివారం నాడు 212 క్వింటాళ్లు, సోమవారం నాడు 1525 క్వింటాళ్లు, మంగళవారం 3080 క్వింటాల్స్ మొత్తం 4817 క్వింటాళ్లను ఉల్లి ని మార్క్ఫెడ్ కొనుగోలు చేసిందని కమిషనర్ తెలిపారు.. ట్రేడర్ల ద్వారా సోమవారం, మంగళవారం రెండు రోజుల్లో కేవలం 233 క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు జరిగినట్లు కమిషనర్ తెలిపారు. రైతు బజార్ లు మరియు మార్క్ ఫెడ్ ద్వారా మొత్తం 5846 క్వింటాళ్ల ఉల్లిని కొనుగోలు చేశామని కమిషనర్ తెలిపారు. ఫీల్డ్ లో ఉన్న 3400 మెట్రిక్ టన్నుల ఉల్లిని కొనుగోలు చేసేందుకు అధికారులు అన్ని విధాలా చర్యలు తీసుకుంటున్నట్లు కమిషనర్ తెలిపారు..ఏ ఒక్క ఉల్లి రైతు కూడా నష్ట పోకూడదని రాష్ట్ర ప్రభుత్వం మార్క్ ఫెడ్ ద్వారా ఉల్లి కొనుగోలు చేస్తుందని కమిషనర్ పేర్కొన్నారు.. కావున రైతులు తొందర పడి పంటను కోయవద్దని, కోతకు వచ్చేవరకు తమ పొలంలో ఉంచి గడ్డ మంచి సైజుకు వచ్చిన తరువాత కోత మొదలు పెట్టాలని, మరియు ఉల్లిని బాగా ఆరబెట్టుకుని, గ్రేడింగ్ చేసి, మార్కెట్ కి తీసుకురావాలని కమిషనర్ రైతులకు విజ్ఞప్తి చేశారు..ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ శాఖ జెడి రామాంజనేయులు, మార్కెటింగ్ ఏడి నారాయణ మూర్తి, మార్కెట్ యార్డ్ సెక్రెటరీ జయలక్ష్మి పాల్గొన్నారు..



# ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచే మహానేత వైయస్సార్..

**: శ్రీశైలం నియోజకవర్గం శిల్పా భువనేశ్వర్ రెడ్డి : శ్రీశైలం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి ఆదేశాలతో కార్యక్రమం**

**ఆత్మకూరు, సెప్టెంబర్ 02, ప్రభాతవార్త :** రెండు తెలుగు ప్రజల హృదయాలలో నేటికీ రాజకీయ ముద్ర వేసుకున్న స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని శ్రీశైల నియోజకవర్గ సమన్వయకర్త శిల్పా భువనేశ్వర్ రెడ్డి అన్నారు మంగళవారం మండల పరిధిలోని వైఎస్ఆర్ స్మృతి వనం లో డాక్టర్ వైయస్సార్ వర్ధంతి వేడుకల సందర్భంగా శిల్పా భువనేశ్వర్ రెడ్డి వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ముందుగా ఆత్మకూరు వైసిపి పార్టీ కార్యాలయం నుంచి నంద్యాల టర్నింగ్ బైకు ర్యాలీ నిర్వహించి వైయస్సార్ విగ్రహానికి పూలమాలవేసి వైసిపి పార్టీ నాయకులు నివాళులర్పించారు వైయస్సార్ శృతి వనం చేరుకొని వైఎస్ఆర్ అభిమానులు నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై ఆయనకు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో భువనేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీశైలం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి ఆదేశాలతో కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు శ్రీశైలం నియోజకవర్గం లో వైయస్సార్ ఆశయాల కోసం గత వైసిపి ప్రభుత్వంలో ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసిన చరిత్ర రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి దక్కిందని కొనియాడారు. నేటికీ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచే వ్యక్తి వైఎస్సార్ అని అన్నారు. నల్లమల్ల అటవీ ప్రాంతంలోని దట్టమైన పావురాల గుట్ట సమీపంలో హెలికాప్టర్ ప్రమాదంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి మృతి చెందిన సంగతిని నేటికీ ఆయన అభిమానులు నాయకులు కార్యకర్తలు జీర్ణించుకోలేక పోతున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ప్రజలను మభ్యపెట్టే విధంగా పరిపాలన కొనసాగిస్తుందని తెలిపారు. ప్రజా సంక్షేమం కోసం పాటుపడిన ప్రభుత్వం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అని ఈ సందర్భంగా తెలియజేశారు. 2029 ఎన్నికల్లో మళ్లీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి పీఠం దక్కించుకోవడం ఖాయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షుడు రాజమొహన్



రెడ్డి, ఎన్ఎస్ సయ్యద్ మీరు, మైనార్టీ సీనియర్ నాయకుడు మోమిన్ మునీర్ భాష, తెలుగోడు మండల వైసీపీ సీనియర్ నాయకులు అంబాల ప్రభాకర్ రెడ్డి, కృష్ణాపురం గ్రామ సర్పంచ్ లక్ష్మిరెడ్డి, మారుబోతుల విజయ్ కుమార్, చేపల రఫిక్, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ బాలస్వామి యాదవ్, మాజీ సింగిల్ విండో చైర్మన్ సురేష్, యువ నాయకులు పాన్ భాష ఏబిఎం పాలెం వైసీపీ ఎస్సీ నాయకులు చిలుక ప్రభుదాసు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వైఎస్ఆర్ అభిమానులు పాల్గొన్నారు.

# గుప్పుమంటున్న..గంజాయి..!

**(మొదటి పేజీ తరువాయి ) :**గుర్తించి ధ్వంసం చేశారు. ఆ మేరకు కేసులు కూడా నమోదు చేశారు. అలాంటి అనుమానిత ప్రాంతాల్లో నిఘా ఎంత మాత్రం ఉంది అనే చర్చ జరుగుతుంది. రైల్వేస్టేషన్లు, బస్టాండ్లు, కొన్ని విద్యాసంస్థల్లో గంజాయి వాడకం ఉందనడంలో సందేహం లేదు. కర్నూలు ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతంలో సాగే మత్తుపదార్థాల వాడకం.. ఇతర అసాంఘిక కార్యక్రమాలను అరికట్టేందుకు పోలీసులు ఎప్పటినుంచో ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. కర్నూలు మెడికల్ కళాశాలలో గంజాయి వాడకం పై తరచుగా వార్తలు వస్తూనే ఉన్నాయి. జొహరాపురం లో గంజాయి పెంపకం ను ఈ ఏడాదే గుర్తించారు. ఆ మేరకు కేసులు సైతం నమోదు చేశారు. మన జిల్లాలోనే కాక చాలా ప్రాంతాల్లో రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు మత్తు పదార్థాలకు అడ్డాలుగా నిలిచిపోయాయి. జిల్లాలో మత్తుపదార్థాలపై ఈ ఏడాది కాలంలో జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లలో నమోదైన కేసుల వివరాలు ఇలా ఉన్నాయి. ఈ ఏడాది ప్రారంభంలో నందవరం పోలీస్ స్టేషన్ లో పోలీసులు ఒకరిని అరెస్టు చేసి ఐదు కిలోల గంజాయి స్వాధీన పరుచుకున్నారు. ఇస్వి పోలీసులు 0.854 గ్రాముల మత్తు పదార్థాలను స్వాధీన పరచుకున్నారు. ఆ కేసులో ఇద్దరిని అరెస్టు చేశారు. కర్నూలు నాలుగవ పట్టణ పోలీసులు రెండు కేసులు నమోదు చేశారు. మొదటి కేసులో 2.4 కిలోలు సీజ్ చేసి, ముగ్గురిని అరెస్ట్ చేశారు. మరో కేసులో 2.7 కిలోల గాంజాని పట్టుకొని ఐదుగురిని అరెస్టు చేశారు. కర్నూలు 3 టౌన్ పోలీసులు క్రైమ్ నెంబర్ 141/2025 కేసులో 11 మందిని అరెస్టు చేసి రెండు కిలోల గంజాయిని స్వాధీన పరుచుకున్నారు. కర్నూలు తాలూకా పోలీసులు క్రైమ్ నెంబర్ 38/25 కేసులో అరకేజీ గంజాయి స్వాధీనం చేసుకోవడంతో పాటు ముగ్గురిని అరెస్టు చేశారు. ఆదోని తాలూకా పోలీసులు ఓ కేసులో 0.312 గ్రాముల మత్తు పదార్థాలను స్వాధీనం చేసుకోవడంతో పాటు ముగ్గురుని అరెస్టు చేశారు. తాజాగా క్రిష్ణగిరి పోలీసులు ఒకరిని అరెస్టు చేసి 10 గ్రాముల మాదకద్రవ్యాలను సీజ్ చేశారు. ఈ విధంగా ఈ ఏడాదిలో ఇప్పటివరకు జిల్లాలో 8 కేసులు నమోదు చేశారు. గత ఏడాది మొత్తానికి 9 కేసులు నమోదు కాగా.. ఈ ఏడాది ఇప్పటికే 8 కేసులు నమోదయ్యాయి. ఇంకా నాలుగు నెలలు సమయం ఉంది. ఇంకెన్ని కేసులు నమోదు అవుతాయో.. మొత్తానికి జిల్లాలో మాదకద్రవ్యాల వాడకం, రవాణాపై మరింత పట్టు బిగించాలని జిల్లా యంత్రాంగం తో పాటు ప్రజలు కోరుతున్నారు.

# గోనెగండ్లలో వైఎస్ఆర్‌కు ఘననివాళి

**గోనెగండ్ల, సెప్టెంబరు 2, ప్రభాతవార్త ;** మండల కేంద్రమైన గోనెగండ్ల లో దివంగత నేత మాజీ సీఎం రాజశేఖర్‌రెడ్డి 16వ వర్ధంతి వైఎస్ఆర్ పార్టీ నాయకులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక బస్టాండ్ ప్రాంగనం నందు ఉన్న వైఎస్ఆర్ విగ్రహనికి పూలమాల వేసి నివాళి అర్పించారు. రాష్ట్రానికి చేసిన సేవలను గర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ, మండల వైసీపీ కన్వీనర్ కృష్ణారెడ్డి, వైసీపీ అనుబంధ స ంస్థల రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రమోద్‌కుమార్‌రెడ్డి, కాశీరెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు మురళినాయుడు, దొరబాబు, గంగాధర్, వైస్ ఎంపీపీ వెంక్రటమిరెడ్డి, తోలు రాముడు, అల్లాబకాష్, గొవింద్, ఖాజాబంద, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పిల్లలకు పూర్తిస్థాయిలో వ్యాధి నిరోధక టీకాలు



**చాగలమర్రి, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** ప్రాణాంతక వ్యాధులకు గురికాకుండ పిల్లలకు పూర్తిస్థాయిలో వ్యాధి నిరోధకటీకాలు తప్పనిసరి అని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి సుదర్శన్‌బాబు అన్నారు. మంగళవారం చాగలమర్రి పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి వివిధరికార్డులను పరిశీలించారు. ఆశా డే సందర్భంగా జరిగిన సమావేశంలో మాట్లాడుతూ పిహెచ్‌సిలో నిర్దేశించిన లక్ష్యాన్ని 100శాతం పూర్తి చేయాలన్నారు. ముఖ్యంగా ఎంఆర్1, ఎంఆర్ 2 వ్యాక్సినేషన్ వందశాతం ఉండాలన్నారు. వ్యాక్సినేషన్ వల్ల ఆరు రకాల జబ్బులను పిల్లలకు రాకుండ ముందు జాగ్రత్త వహించవచ్చునన్నారు. వ్యాక్సినేషన్ వేసి ప్రతి పిల్లవాడి వివరాలను యూవిన్ స్టోర్‌లో నమోదు చేయాలని సూచించారు. వైద్యురాలు అంజలి, హెచ్‌ఈ విజయభారతి, సంటెన్న, ఎంపిహెచ్‌ఇఓలు జగదీశ్వరప్ప, సుబ్బ రాయుడు, వెంకటేశ్వర్లు, సూపర్‌వైజర్ రామలింగారెడ్డి, ఎంఎల్‌హెచ్‌పిలు, ఎఎన్‌ఎంలు, ఆశ కార్యకర్తలు, పాల్గొన్నారు.

# దశమి ఉత్సవాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి



**గోనెగండ్ల, సెప్టెంబరు 2, ప్రభాతవార్త :** గోనెగండ్లలో ఈనెల 12నుంచి 16 వతేది వరకు జరుగుతున్న దశమి ఉత్సవాలలో భక్తులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి ఆదేశించారు. మంగళవారం ఎంపీడీవో సమావేశ భవనం నందు మండల అధికారులతో దశమి ఉత్సవాలపై సమీక్ష నిర వ్యహించారు. గ్రామంలో ఎలాంటి ఇబ్బందులు ఉన్నాయి. వాటిని ఎలా పరిష్కరించాలనే అంశంపై చర్చించారు. ఆయన మాట్లాడుతూ దశమి సందర్భంగా గోనెగండ్లకు వేలాదిమంది భక్తులు వస్తుంటారు. కావున తాగునీరు సమస్య లేకుండా చూడాలని, రోడ్లు గుంతలు లేకుండా చర్యలు తీసుకోవాలని, వీదిలైట్లు ఏర్పాటు చేయాలని, విద్యుత్ సమస్య రాకుండా చూడాలని, ఉత్సవ సమయంలో శాంతిభ ద్రతలు ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని పోలీసులకు సూచించారు. అలాగే వాహనాల రాక పోకలకు ఇబ్బంది లేకుండా చూడాలని ఇతరత్ర పనులను వెంటనే పూర్తి చేయాలని పలు శాఖ అధికారులకు ఆదేశించారు. తహశీల్ధార్ రాజేశ్వరి, ఎంపీడీవో మణి మంజరి, సీఐ విజయ భాస్కర్, గ్రామ సర ్పంచ్ హైమావతి, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ శ్రీనివాసరెడ్డి, ఎమ్మిగనూరు మార్కెట్ యార్డు చైర్మన్ మల్లయ్య, మండల కన్వీనర్ తిరుపతయ్యానాయుడు, కాంట్రక్టర్ షేక్షవలి, తిమ్మారెడ్డి, నజీర్‌సాహెబ్, నూరఅహ్మద్, భారతం రహంతుల్లా, ముల్లా మాభాషా, రాంపురం రఫిక్, రమేష్‌నాయుడు, సందీప్‌నాయుడు, మునిస్వామి, నాగరాజు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగాడాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి



**ఆళ్లగడ్డ, సెప్టెంబర్ 2, ప్రభాతవార్తః** దివంగత ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి వైసీపీ నాయకులతో కలిసి ఆళ్లగడ్డ పట్టణంలోని నాలుగురోడ్ల కూడలిలోని వైయస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈకార్యక్రమంలో వైసీపీ నాయకులు భూమా కిశోర్‌రెడ్డి, ఎంపీపీ గజ్జెల రాఘ వేంద్రారెడ్డి, గొట్లూరు సుధాకర్‌రెడ్డి, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# పేదల గుండెల్లో చెరగని స్థానం



**సంజామల, సెప్టెంబర్ 2, ప్రభాతవార్తః** దివంగత నేత, మాజీ ముఖ్యమం త్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి పేదల గుండెల్లో చెరగని స్థానం సంపాదించుకున్నారని ఆకుమల్ల ముస్లీం మైనార్టీ నాయకులు ఉయ్యాలవాడ ఖాశీం బాషా అన్నారు. స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి 16వ వర్ధంతి సందర్బంగా ఆకుమల్ల ముస్లీం మైనార్టీ నాయకులు ఖాశీం బాషా ఆద్వర్యంలో వైయస్ఆర్ విగ్రహానికి పాలాబిషేకం చేసి పూలమాలలతో నివాళ్లు అర్పించారు. వైసీపీ నాయకులు పేరం వెంకటేశ్వర్‌రెడ్డి, ఎద్దుల మోహన్‌రెడ్డి, లవనూరు ఉశేన్‌రెడ్డి, ఉప సర్పంచ్ హాజీపీర, గౌరిగారి మల్లిఖార్జునరెడ్డి, దుబ్బు వెంకటరామిరెడ్డి, గూటిపల్లి నాగేశ్వర్‌రెడ్డి, గూటిపల్లి భూపాల్‌రెడ్డి, దారెడ్డి సుధాకర్‌రెడ్డి, దస్తగిరి, పాణ్యం నారాయణ, చాకలి పుల్లయ్య, దేవదాసు చంద్ర సుందరసం పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధి అంటేనే డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి



**అవుకు రూరల్, సెప్టెంబర్ 2, ప్రభాతవార్తః** రాష్ట్ర అభివృద్ధి అంటే డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి గుర్తువస్తారని నంద్యాల వైఎస్సార్‌సిపీ ముఖ్య నాయకులు చల్లా విఘ్నేశ్వర్‌రెడ్డి మంగళవారం అన్నారు. డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా అవుకుపట్టణంలోని ఎస్సీ కాలనీ నందు వైయస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం చల్లా విఘ్నేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలు సంక్షేమ పథకాలు తీసుకుంటున్నారంటే డాక్టర్ వైయస్‌రాజశేఖర్‌రెడ్డికి మాత్రమే చెందుతుందన్నారు. కార్పొరేట్ ఆసుపత్రుల్లో అందించే వైద్యం పేదలకు ఉచితంగా అందించిన ఘనత డాక్టర్ వైయస్‌ఆర్‌దే అన్నారు.

# కౌతాళంలో ఘనంగా వైఎస్సార్ 16వ వర్ధంతి వేడుకలు



**కౌతాళం, సెప్టెంబరు02, ప్రభాతవార్త;** దివంగత మాజీ ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 16వ వర్ధంతి వేడుకలను మంగళవారం మండలకేంద్రమైన కౌతాళంలో ఆ పార్టీ మండల కన్వీనర్ ప్రహ్లాద ఆచారి ఆధ్వర్యంలో నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ పేదల పాలిట పెన్నిది, సంక్షేమానికి పెద్దపీట వేసిన మహానేత వైఎస్సార్ అని చెప్పారు. ఆరోగ్యశ్రీ, ఉచిత విద్యుత్, జలయజ్ఞం, ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇలా ఎన్నో సంక్షేమ పథకాలను, బడిఈడు పిల్లల నుంచి ముసలి వారి వరకు సంక్షేమ పథకాలను అందించి సంక్షేమ సారథిగా పేదల ఎదుగుదలకు బాటలు వేసిన గొప్ప నాయకుడు వైఎస్సార్ అని చెప్పారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కౌతాళం సర్పంచ్ పాల్ దినకర్, ఉప సర్పంచ్ సక్రి తిక్కయ్య, మాజీ సర్పంచ్ అవతారం, వైస్ ఎంపీపీ బుజ్జిస్వామి, మాజీ హైస్కూల్ చైర్మన్ వడ్డే రాము, కౌతాళం మండల మైనార్టీ అధ్యక్షులు ఇద్రూస్‌బాషా, మాజీ సచివాలయ కన్వీనర్ వడ్డే చిన్న హుసేని, అంజి, రామకృష్ణ, పూజారి లింగన్న, కాత్రికి ఎంపీటీసీ మూకన్న పాల్గొన్నారు.

# మీ ఆరోగ్యం మీ చేతుల్లో

**అవుకు రూరల్, సెప్టెంబర్ 2, ప్రభాతవార్తః** మన నివాస పరిసరాల పరిశుభ్రతతోనే మన ఆరోగ్యం మన చేతుల్లో ఉంటుందని అవుకు సామాజిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ అభినయ్ మంగళవారం అన్నారు. స్థానిక వైద్య శాల యందు నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, పరిసర ప్రాంతాలన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని చేతులు పలుసార్లు శుభ్రం చేసుకుంటు ఉండాలన్నారు. టైర్లు, డ్రమ్ముల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. మురికినీరు నిల్వ ఉండకుండా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. వర్షాకాలంలో వచ్చే జ్వరం, దగ్గు, జలుబు తదితర రోగాలను నిర్లక్ష్యం చేయకుండా స్థానిక ఆరోగ్యకేంద్రాలకు వచ్చి తగు సలహాలు తీసుకోవాలన్నారు. చిన్నపిల్లల డాక్టర్ కళ్యాణ్ పాల్గొన్నారు.

# ప్రతి పేదగుండెలో ఆ నిండైన రూపమే..

**– జడ్పీటిసి దాదిపోగు సుంకన్న – వెల్దుర్తిలో దివంగత వైఎస్సార్ 16వ వర్ధంతి వేడుకలు..**



**వెల్దుర్తి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :** ప్రతి పేదగుండెలో ఆ నిండైన(మహానేత దివంగత వైఎస్.రాజశేఖర్‌రెడ్డి) రూపమే కనిపిస్తుందని మండల జడ్పీటిసి దాదిపోగు సుంకన్న అన్నారు. మండల కేంద్రమైనవెల్దుర్తిలో దివంగత వైఎస్సార్ 16వ వర్ధంతి వేడుకలు వైకాపా నాయకులు, కార్యకర్తలతో కలిసి మంగళవారం నిర్వహించారు. వారు వైకాపా కార్యాలయం నుంచి బయలుదేరి పాతబస్టాండ్ చేరుకున్నారు. అక్కడ వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జడ్పీటిసి దాదిపోగు సుంకన్న మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పాలనలో ప్రవేశపెట్టిన పథకాలు ఆరోగ్యశ్రీ 108,104సేవలు రాష్ట్రప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయన్నారు. వైకాపా నాయకులు ఆరిఫ్, దేవరాజు, రమేష్, బాలాజీ, పెద్దన్న, రాజు పాల్గొన్నారు.

# శాస్త్ర సాంకేతిక రంగంలో భారతదేశం ఎన్నో విజయాలు



**కర్నూలు విద్య, సెప్టెంబర్ 2, ప్రభాతవార్తః** శాస్త్రసాంకేతిక రంగంలో భారతదేశం ఎన్నో విజయాలు సాధించడం దేశ ప్రజలందరికి ఎంతో గర్వకారణమని కెవిఆర్ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. మంగళవారం నగరంలోని కెవిఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో భారత అంతరిక్ష పరిశోధన కేంద్రం శ్రీహరికోట వారి ఆధ్వర్యంలో స్పెస్ అన్ వీల్స్ ప్రొగ్రామ్ ద్వారా విద్యార్థినిలకు అంతరిక్ష పరిశోధనలో భారతదేశం సాధించిన మహోన్నత విజయఘట్టంను ప్రదర్శించారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ముఖ్య అతిథిగా హాజరయి మాట్లాడుతూ విద్యార్థినిలు నైపుణ్యాలు పెంచొకొని మహోన్నతరంగంలో ఉద్యోగఅవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు. కార్యక్రమానికి అతిథిగా ఇస్రోలో సీనియర్ సైంటిస్టుగా విధులు నిర్వహించి రిటైర్డ్ అయిన చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యార్థినిలు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని పట్టుదలతో సాధించాలని స్పేస్‌సైన్స్‌కు సంబంధించిన మూల విషయాలను విద్యార్థినిలకు వివరించారు. భౌతికశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ శారద మాట్లాడుతూ విద్యార్థినిలు రాకెట్‌లు, శాటిలైట్‌ల నమూనాలను తిలకించి వాటి పనితీరును వివరంగా తెలుసుకొని కార్యక్రమ ముఖ్యలక్ష్యమైన విద్యార్థులు భావి భారత సైంటిస్టులు నెరవేరేలా స్పేస్ సైన్స్‌లో ఉన్నత ఉద్యోగాలు, పరిశోధనా దిశగా లక్ష్యాలు ఏర్పరచుకోవాలని సూచించారు. కార్యక్రమానికి భౌతికశాస్త్ర అధ్యాపకురాలు డాక్టర్ ఎం పద్మావతి సమన్వకర్తగా వ్యవహారించారు. సిల్వర్‌జూబ్లి కళాశాల, పురుషుల డిగ్రీ కళాశాల, కస్తూరిబా పాఠశాల, సెయింట్‌జోషఫ్ పాఠశాల విద్యార్థులు, కెవిఆర్ కళాశాల అధ్యాపకులు వాసవీదేవి, జి సుధాకర్, ఎస్ సునీత, టి సునీత, వై సునీత, జి విజయలక్ష్మీ పాల్గొన్నారు.

# ఘనంగా వైయస్ఆర్ 16వ వర్ధంతి వేడుకలు



**ఉయ్యాలవాడ, సెప్టెంబర్ 2, ప్రభాతవార్తః** ఉయ్యాలవాడ మండల పరిధిలోని హరివరం గ్రామంలో మంగళవారం మహానేత వైయస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి వేడుకలు వైసీపీ నాయకులు శ్రీనివాసులు వైయస్ఆర్ 16వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా వైయస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహానేత వైయస్ రాజశేఖర్‌రెడ్డి ప్రతినిత్యం ప్రజల శ్రేయస్సు గురించి ఆలోచించేవారు. రైతుల జీవితాల్లో వెలుగు నింపేందుకు తొలిసారిగా ఉచిత విద్యుత్ పథకాన్ని ప్రారంభించారు. పేద ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని 108, ఆరోగ్య శ్రీ పథకాలు ప్రవేశపెట్టి ప్రతిఇంటిలో వెలుగు నింపేందుకు పెద్ద కొడుకుగా నిలిచిపోయారు. వైయస్ రాజశేఖర్‌రెడ్డి పార్టీలకతీతంగా అందరిని మనుస్సులో నిలిచిపోయి మహానేతగా నిలిచారని శ్రీనివాసులు తెలిపారు. వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అబ్దుల్లాపురం గ్రామంలో పొలం పిలుస్తోంది



**వెలుగోడు, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** మండల పరిధిలోని అబ్దుల్లాపురం గ్రామంలో మంగళవారం వ్యవసాయ శాఖ అధికారులు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఏవో శ్వేత మాట్లాడుతు రైతులకు ముఖ్యంగా వివిధ పంటలలో నానో యూరియా ఎలా వాడుకోవాలో దాని వలన ఉపయోగాల గురించి రైతులకు వివరించారు. వరి పంటలో నానో యూరియా మరియు నానో డిఏపిలను పిలకల దశ మరియు కోటాకు దశలలో వాడడం వలన దిగుబడులు చాల పెరుగుతాయి, అలాగే మొక్కజొన్న పంట కూడా నానో యూరియా, నానో డిఏపిలను ఉపయోగిస్తే నత్రజని మామూలు యూరియా కంటే ఎక్కువ సమర్థవంతంగా పంట తీసుకుంటుంది. దానికి తగ్గట్టు దిగుబడులు కూడా పెరుగుతాయని ఏవో రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల హృదయాలలో చిరస్మరణీయుడు వైయస్సార్..



**ఆస్పరి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అంధించి ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడు డా.వై.యస్.రాజశేఖర్‌రెడ్డి అని సొసైటి మాజీ చైర్మన్ కట్టెల గోవర్ధన్, వైకాపాఎస్సీసెల్ రాష్ట్ర కార్యదర్శి మహానంది, మాజీ మండల కన్వీనర్ పెద్దయ్య కొనియాడారు. మంగళవారం మండల కేంద్రమైన ఆస్పరిలో స్తానిక జగనన్న కాలనీలో మాజీ సి.ఎం.వై.యస్.రాజశేఖర్‌రెడ్డి 16వ వర్ధంతి సంధర్భంగా మండల పార్టీ మడల కన్వీనర్ బసవరాజు ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతు పేద ప్రజల కోసం ఆరోగ్యశ్రీ 108, ఫీజురియంబర్స్‌మెంట్, ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజల హృదయాలలోచెరగని ముద్ర వేసుకున్న మహానీయుడు అని కొనియాడారు. సర్పంచ్ వెంకటేష్, ఎంపిటిసీ రాధాకృష్ణ, తాలుకా యూత్ వింగ్ అధ్యక్షులు అశోక్, జిల్లా యూత్ అధ్యక్షులు మసాల ప్రకాష్, మాజీ ఎపిటిసి మురళీమోహన్, తిమ్మప్పనాయుడు, తేవుల ప్రకాష్‌యాదవ్, రాజశేఖర్‌నాయుడు, పాండు, కాకాప్రభాకర్, ఆంజనేయ, నల్లన్న, మునిస్వామి, లక్ష్మన్న పాల్గొన్నారు.

# ఎయిడ్స్ పై అవగాహన కోసము జిల్లా స్థాయీ మారథాన్

**కర్నూలు హాస్పిటల్, సెప్టెంబర్ 02, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ మండలి ప్రాజెక్టు డైరెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సర్వోన్నత అధికారి శ్రీ రంజీత్ బాషా అనుమతితో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఎయిడ్స్ నియంత్రణ నివారణా విభాగం జిల్లా క్రీడా శాఖా సమాయుక్త ఆధ్వర్యం లో జిల్లా స్థాయీ మారథాన్ 5 కి. మీ పరుగు పోటీలు 06. వ తేది ఉదయం 6. 00 లకు కర్నూలు కోల్స్ కళాశాల నుండి పార్కు రోడ్, రాజ్ విహార్ , కర్నూలు వైద్యా కళాశాల , సీ క్యాంప్ మీదుగా నంద్యాల చేక్ పోస్టు వరకు నిర్వహిస్తున్నట్లు ఇంచార్జ్ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ భాస్కర్ తెలిపినారు. ఈ పోటీలలో పాల్గొనడానికి అర్హతలు కర్నూలు జిల్లా నివాసులై ఉండాలి, 17 నుండి 25 సం. వయసు గల విద్యార్థిని, విద్యార్థులు, యువతి యువకులు, పురుషులు, మహిళలు మరియు ట్రాన్స్‌జండర్లు అని తెలిపినారు. అలాగే గతములో జిల్లా స్థాయీ మారథాన్ 5 కి. మీ పరుగు పోటీలలో పాల్గొని బహుమతి పొందిన వారికి ప్రవేశము లేదని తెలిపినారు. అలాగే జిల్లా క్రిడా శాఖా అధికారి భూపతి రావు మరియు క్లస్టర్ ప్రోగ్రామ్ మేనేజర్ అలీ హైదర్ మాట్లాడుతూ యువత అవగాహన రాహిత్యం మరియు సామాజిక మద్యమాల ప్రభావము వల్ల తప్పుడు దారిలో వేల్తున్నారని, యువతలో హెచ్.ఐ.వి డ్రగ్స్ పట్ల అవగాహన కలిగించేందుకు ఉద్దేశించిన యూత్ ఫెస్ట్ కార్యక్రమంలో భాగంగా జిల్లాస్థాయీ మారథాన్ 5 కి. మీ పరుగు పోటీలు నిర్వహించడం జరుగుతుంది అన్నారు. గెలుపొందిన వారికీ పురుషులు విభాగములో మోదటి బహుమతిగా రూ. 10,000/, రేండవ బహుమతిగా రూ.7,000/ మహిళా విభాగములో మోదటి బహుమతిగా రూ. 10,000/ రేండవ బహుమతిగా రూ.7,000/మరియు ట్రాన్స్‌జండర్లు విభాగములో మోదటి బహుమతిగా రూ.10,000/ రేండవ బహుమతిగా రూ.7,000/ ఇస్తున్నామని అధికారులు తేలిపినారు. జిల్లా అధికారులు మాట్లాడుతూ జిల్లాలో ఉన్న అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాల నుండి విద్యార్థిని, విద్యార్థులు, యువతి యువకులు, స్పోర్ట్స్ విభాగము వారు, మహిళలు మరియు ఇతరులు పాల్గొనాలని తద్వారా ఎయిడ్స్ రహిత జిల్లా కోసం అందరు కృషి చేయాలనీ పిలుపునిచ్చారు. పోటీల్లో గేలిచినా వారికి రాష్ట్రా స్థాయీ పోటీలో పాల్గొనే అవకాశము ఉంటుందని వారికీ రవాణా ఖర్చులు ఆరోగ్య శాఖవారు ఇస్తారని తేలిపినారు

# వైఎస్ఆర్ అందరికి మార్గదర్శకం



**రుద్రవరం, సెప్టెంబరు 2, ప్రభాతవార్త :** రాజకీయాల్లో దివంగతనేత, మాజీ ముఖ్యమంత్రి డా.వైఎస్.రాజశేఖరరెడ్డి అందరికీ మార్గదర్శకమని రుద్రవరం మండల వైయస్ఆర్ కాంగ్రెస్‌పార్టీనేతలు కొనియాడారు. దివంగతనేత డా.వైఎస్.రాజశేఖరరెడ్డి 16వ వర్దంతి వేడుకలు మండలకేంద్రమైన రుద్రవరంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఇందులోభాగంగా రుద్రవరంలోని అమ్మవారిశాల వద్ద నాలుగురోడ్లకూడలిలో వైకాపానాయకులు దివంగత నేత డా.వైఎస్.రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ నిరుపేదల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమపథకాలు ప్రవేశపెట్టి ప్రజల గుండెల్లో చిరస్థాయిగ నిలిచిన మహనోత్న వ్యక్తి డా.వైఎస్.రాజశేఖరరెడ్డి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండల కన్వీనర్ ప్రసాదరెడ్డి, ఎంపిపి బాలస్వామి, వైకాపా యువనాయకులు టి.లింగందిన్నె హరినారాయణ, ఆర్ఎంపి డా.ఎందుపల్లిప్రభాకర్; టిపి, నరసింహారావు, కొల్లంపుల్లయ్య, సోషల్‌మీడియా మండల ఉపాధ్యక్షులు కాదర్‌బాష, గపూర్‌సాహెబ్, జాకీర్‌హుసేన్, సాహెబ్‌హుసేన్, మాబుహుసేన్, నెంబర్‌వన్ హుసేన్, డి.కొట్టాలనాగార్జున, సిమోన్, పాములేటి, మహేంద్రరెడ్డి, నాగన్న, తెలుగుబాలన్న, పలువురు వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజల హృదయాలలో నిలిచిపోయిన మహానేతకు ఘన నివాళిలు



**తుగ్గలి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:** ఎన్నో సంక్షేమ పథకాఆలను ప్రజలకు అధించి వారి హృదయాలలో స్థిరస్థాయిగా నిలిచిన మహానీయుడు స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి డా.వై.యస్.రాజశేఖర్‌రెడ్డి అని పత్తికొండ మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన తుగ్గలిలో వై.యస్సార్ 16వ వర్ధంతి సంధర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళిలలు అర్పించారు. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతు వైయస్సార్ అంటే ఒక ఆత్మీయ పలకరింపు. పార్టీ మండల అధ్యక్షుడు అట్ల గోపాల్‌రెడ్డి, సీనియర్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యాక్షుడు జిట్టా నాగేష్‌యాదవ్, తుగ్గలి మోహన్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

# నిరుపేదల పెన్నిధిగా వైయస్ఆర్



**ప్యాపిలి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :** నిరుపేదల పెన్నిధి, రైతు బాంధవుడు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డిని వైకాపా నాయకులు మెట్టు వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం స్థానిక వైస్సార్‌సీపీ కార్యాలయంలో వైయస్ఆర్ చిత్ర పటానికి వైసిపి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా చేసిన వైఎస్.రాజశేఖరరెడ్డి అమలు చేసిన ఆరోగ్యశ్రీ, ఫీజు రియంబర్స్మెంట్, రైతు రుణమాఫీ వంటి పథకాల ద్వారా ప్రజల గుండెల్లో ఇప్పటికీ ఆయన బ్రతికే ఉన్నారన్నారు. నాయకులు పోతుదొడ్డి కృష్ణమూర్తి, గద్దం భువనేశ్వరరెడ్డి, బొర్ర మల్లికార్జున రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, బోరెడ్డి కృష్ణ రెడ్డి, రాజా మురళి, బషీర్, బోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, వెంగళంపల్లె సర్పంచ్ రంగస్వామి, మస్తాన్ ఖాన్, జలదుర్గం సర్పంచ్ దస్తగిరి, బంగి నాగరాజు, వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పత్తికొండ తహసిల్దార్‌ను సస్పెండ్ చేయాలి

**పత్తికొండ, సెప్టెంబర్ 2,ప్రభాతవార్త:** ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్లకు కొరకు వచ్చిన దరఖాస్తులను ఎలాంటి విచారణ చేయకుండా సర్టిఫికెట్లను జారీ చేసిన పత్తికొండ తహసిల్దార్ ను వెంటనే సస్పెండడ్ చేయాలని బిజెపి నియోజకవర్గం కో కన్వీనర్ గోవర్ధన్‌నాయుడు డిమాండ్ చేశారు. మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతు తమాసిల్దార్ నిర్లక్ష్యం కారణంగా ఎకనామికల్, బ్యాక్‌వర్డ్ క్యాస్ట్ నిజమైన అర్హులు తీవ్రంగా నష్టపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉద్యోగాలు, పించన్ పొందుతున్న వారు., అధిక ఆదాయం ఉన్నవారు సర్టిఫికెట్లు పొంది లబ్ధి పొందుతున్నారని ఆయన తెలిపారు. కావున జిల్లా ఉన్నతాధికారులు రెవెన్యూ కార్యాలయంలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై విచారణ చేసి వెంటనే తహసిల్దార్‌ను సస్పెండు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఆశా వర్కర్ లక్ష్మిదేవికి అభినందనలు




**కొలిమిగుండ్ల, సెప్టెంబర్ 2, ప్రభాతవార్తః** కొలిమిగుండ్ల మండల కేంద్రంలో గవర్నమెంట్ ఆసుపత్రి నుండి కడపలో జరిగిన రాష్ట్ర మహాసభల్లో కొలిమిగుండ్ల గ్రామానికి చెందిన ఆశా వర్కర్ లక్ష్మీదేవి రాష్ట్ర మహాసభల్లో రాష్ట్ర కౌన్సిలర్‌గా ఎనున్నుకోవడం జరిగింది. ఈసందర ్భంగా కొలిమిగుండ్ల మండలంలో ఆశా డే సందర్భంగా వారికి ఎఐటియుసి మండల సెక్రెటరీ వడ్డె మహేష్ ప్రభుత్వాసుపత్రి వద్దకు వెళ్లి రాష్ట్ర కౌన్సిలర్‌గా ఆశా వర్కర్లలో మీమ్ములను ఎన్నుకున్నందకు అభినందలు తెలుపుతున్నామన్నారు. ఇంకా భవిష్యత్తులో ఎన్నో పదువులు పొందాలని వడ్డె మహేష్ కోరారు.

# నందీశ్వరునికి వెండి కంఠాహారం బహుకరణ



**బనగానపల్లె, సెప్టెంబర్ 2, ప్రభాతవార్తః** పెద్దవడుగూరు మండలం భీమునిపల్లె గ్రామ వాసి వీరారెడ్డి మంగళవారం మండలంలోని యాగంటి ఉమా మహేశ్వర దేవస్థానం నందీస్వామికి అలంకరించు సుమారు రూ.60వేలు విలువచేసే 360 గ్రాముల వెండి కంఠాహారం స్వామివారికి అందజేశారు. దాతకు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి జ్ఞాపికను అందజేశారు. అనంతరం తీర్థప్రసాదాలు అందజేయడం జరిగింది. ఆలయ కార్యనిర్వాహణ అధికారి డి పాండురంగారెడ్డి, యాగంటిపల్లె ఉప సర్పంచ్ మౌలీశ్వర్‌రెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు మహేష్ శర్మ, సత్యనారాయణ శర్మ, రాఘవేంద్ర శర్మ, దేవుడు, ప్రవీణ్ శర్మ, ఆలయ సిబ్బంది రమేష్, ప్రసాద్ పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్ళిన డాక్టరుకు సన్మానం



**ప్యాపిలి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :** ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టరు రంగారెడ్డి, డాక్టరు రాహుల్ ఆధ్యర్యంలో మంగళవారం ఆశడే సమీక్ష సమా వేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్లిన డాక్టరు వాణిశ్రీ, పదవి విరమణ చేసిన రోజమేరీ, గంగాదేవి, ధరణి, కేశమ్మ, ప్రభావతి, విశ్వకుమార్ ను సిబ్బంది సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు సకాలంలో వైద్య సేవలను అందించి ఆసుపత్రికి మంచి పేరు తీసుకొని రావాలని కోరారు. డాక్టర్ రాజారావు, రామచంద్రరెడ్డి, సుమతిదేవి, రాఘవేంద్రగౌడు, మనోహర్ రెడ్డి, సరోజ, ఎంఎల్ హెచ్ పిలు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# జనహృదయ విజేత రాజ'శేఖరు'డు..

**– ఘనంగా రాజశేఖర్‌రెడ్డి 16వ వర్ధంతి..**



**కోసిగి, సెప్టెంబరు 2, ప్రభాతవార్త :** పేద ప్రజల గుండెల్లో చిరకాలం పదిలంగా స్థానం సంపాదించుకుని జన హృదయ విజేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి నిలిచారని వైకాపా జిల్లా ఉపాధ్యక్షులు, కోసిగి మండల ఇంచార్జ్ మురళీమోహన్‌రెడ్డి, వైకాపా మండల అధ్యక్షులు బెట్టన్నగౌడ్, ఎంపీపీ లవకుశ ఈరన్నలు అన్నారు.. దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 16వ వర్ధంతిని మంగళవారం కోసిగిలో వైకాపా నాయకులు ఘనంగా నివాళ్లలర్పించారు..ముందుగా వైఎస్సార్ సర్కిల్‌లో ఉన్న శ్రీ అంజినేయ స్వామివిగ్రహంకు, అక్కడే ఉన్న వాల్మీకి మహర్షి విగ్రహాలకు పూల మాలలు వేసి ఘనంగా పూజలు నిర్వహించారు.. అనంతరం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి నిలువెత్తు విగ్రహానికి పాలాభిషేకం చేసి, జలాభిషేకం చేసి నిలువెత్తు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు.. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడానికినిబద్ధతతో కృషి చేసిన మహానీయుడు వైఎస్ఆర్ అని, పేద ప్రజలకు కార్పోరేట్ వైద్యం కల అనుకుంటే దాన్ని సైతం ఆరోగ్యశ్రీ కిందప్రవేశపెట్టి వారి కలను నిజం చేసారన్నారు.. ఉన్నత చదువులు కొనలేమని భావించిన సరస్వతీ పుత్రులకు ఫీజు రియింబర్సుమెంట్ వరం కల్పించిన ఘనుడు రాజశేఖర్‌రెడ్డి అని కొనియాడారు.. నిరుపేద ముస్లీం యువతకు విద్యా ఉద్యోగావకాశాల్లో ప్రత్యేకప్రత్యేక రిజర్వేషన్లు తీసుకువచ్చిన గొప్పవాడని, పండుటాకులకు నెలసరి ఫించన్ ఇచ్చి వారి ఆకలి తీర్చిన పేదింటి ఆణిముత్యమన్నారు. జనం కష్టసుఖాలను తెలుసుకునేందుకు చేపట్టిన ప్రజాప్రస్థానం పాదయాత్రలో రైతుల కష్టాలు చూసి చలించిపోయారని,దీంతో దేశానికి వెన్నెముక వ్యవసాయమేనని బలంగా విశ్వసించి సాగునీటి ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టిన జలప్రదాతయని కొనియాడారు..ముఖ్యంగా రైతులకు రుణాలు మాఫీ చేసి లక్షల రైతు కుటుంబాల్లో వెలుగులు నింపారని, ముఖ్యమంత్రిగా పదవి చేపట్టిన అనంతరం రూ.2లకే కిలో బియ్యం, రైతులకు ఉచిత విద్యుత్, 108 అంబులెన్సు, ట్రీపుల్ ఐటీల ఏర్పాటు సహా ఎన్నో ప్రజా ప్రయోజన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాడన్నారు.. అయితే ఇన్ని ప్రజా సంక్షేమాలను తీసుకువచ్చిన సంక్షేమాధిపతి జనహృదయ నేత రాజశేఖర్‌రెడ్డి మన మధ్య లేకపోవడం బాధాకరమన్నారు.. అలాగే ఈయన అడుగు జాడల్లోనే ఆయన కుమారుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నడుస్తూ రాష్ట్రంలో ప్రజారంజకమైన పాలక కొనసాగిసూ దివంగత రాజశేఖర్‌రెడ్డి పేరును రాష్ట్ర ప్రజల గుండెల్లో నిలుపుతున్నారన్నారు.. ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే పేద ప్రజల సంక్షేమం కోసం పాటుపడిన వ్యక్తిగా గుర్తించబడ్డారని, చివరి రక్తపు బొట్టు వరకు ప్రజల కోసం వారి శ్రేయస్సు కోసమే ప్రయాసపడ్డారని తెలిపారు.. ముఖ్యంగా నిరుపేదలకు కావల్సిన కనీసపు అవసరాలైన గూడు, బట్ట, తిండి లాంటివి కోసం ఆయన అహర్నిశలు కృషి చేసి వాటిని నిరుపేదలకు అందించాడన్నారు. వికలాంగుల, వితంతువుల, వృద్ధులకు సామాజిక పింఛన్‌లను అందించి వారిని ఆదుకున్న ఘనత రాజశేఖర్‌రెడ్డిదేనన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్‌పిటిసి మంగమ్మ, నాడిగేని నాగరాజు, కేయి.నరసింహులు, మహంతేష్‌స్వామి, శంశుద్దీన్, జగదీష్‌స్వామి, ముకుంద కృష్ణమూర్తి, బుల్లి నరసింహులు, దొడ్డి నరసన్న, కొర్వి నాగరాజు, సోమేష్, బసిరెడ్డి, జుమ్మలదిన్నె నాగమ్మ, కెసి.ఎల్లయ్య, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా వైఎస్సార్ 16వ వర్ధంతి వేడుకలు



**గడివేముల, సెప్టెంబరు02, ప్రభాతవార్త;** దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 16వ వర్ధంతి వేడుకలను మంగళవారం మండలకేంద్రమైన గడివేములలోని వైసీపీ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ మండల కన్వీనర్ బొంతల మధుసూదనగుప్తా ఆధ్వర్యంలో నిర్వహించారు. వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వైసీపీ పార్టీ మండల కన్వీనర్ బొంతల మధుసూదనగుప్తా మాట్లాడుతూ పేదల పాలిట పెన్నిధి, సంక్షేమానికి పెద్దపీట వేసిన మహానేత వైఎస్సార్ అని చెప్పారు. బడిఈడు పిల్లల నుంచి ముసలి వారి వరకు సంక్షేమ పథకాలను అందించి సంక్షేమ సారథిగా పేదల ఎదుగులకు బాటలు వేసిన గొప్ప నాయకుడు వైఎస్సార్ అని చెప్పారు. ఆయన ఎల్లప్పుడూ ప్రజల మదిలో నిలిచి ఉంటారన్నారు. మండల కన్వీనర్ బొంతల మధుసూదనగుప్తా, వైసీపీ నాయకులు నాగేశ్వరరెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, చంద్రమౌళీశ్వర్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, రమణరెడ్డి, నంద్యాల వెంకటేశ్వర్లు, నభిరసూల్, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన నేత వైఎస్సార్

**– మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి**



**మంత్రాలయం, సెప్టెంబరు02, ప్రభాతవార్త;** దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కాచాపురం సర్పంచ్ వై.జయమ్మ తో కలిసి వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి మాట్లాడుతూ పేదలకు అవసరమైన సంక్షేమ పథ కాలతో పాటు అన్నదాతలకు సాగునీటి ప్రాజెక్టులు మంజూరు చేసి, ప్రతి పేదవాడికి వైద్యం అందిం చాలన్న ఉద్దేశ్యంతో 108, 104 ఆరోగ్యశ్రీ, విద్యార్థులకు ఫీజు రీయింబర్సమెంట్, స్కాలర్‌షిప్‌లతో ఎంతోమంది విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపిన మహానీయుడని ఆయన సేవలను కొనియాడారు.

**– మంత్రాలయం మండలంలో వైఎస్సార్ వర్ధంతి వేడుకలు..**

మంత్రాలయం మండలకేంద్రంలోని రాఘవేంద్ర సర్కిల్‌లో వైఎస్సార్ విగ్రహానికి వైఎస్సార్సీపీ మండల అధ్యక్షులు జి.భీమారెడ్డి, వైఎస్సార్సీపీ మండల ఇన్‌చార్జి సి.వి.విశ్వనాథ్, సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య, తుంగభద్ర గ్రామంలో వైఎస్సార్సీపీ నాయకులు కృష్ణారెడ్డి, రచ్చుమర్రి గ్రామంలో వైఎస్సర్సీపీ నాయకులు రోగప్ప, బొజ్జప్ప, మాలపల్లి గ్రామంలో సర్పంచ్ సీతారామిరెడ్డి, ఈరన్న, వీరేష్, సిద్ధప్ప, భూషణరెడ్డి, ఉచ్చప్ప, వడ్డే సురేష్, రోగోడు, భీమసేన దితరుల ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## వైయస్ రాజశేఖర్ రెడ్డికి ఘన నివాళి అర్పించిన వైసిపి నాయకులు



**చిప్పగిరి ,సెప్టెంబర్ ,02, ప్రభాతవార్త :** మండల కేంద్రంలో దివంగతనేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ సర్కిల్లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, వైయస్సార్ చిత్రపటానికి వైయస్సార్సీపి మండల కన్వీనర్ జూటూరు మారయ్య, ఎమ్మెల్యే బుసినినే విరుపాక్షి సోదరుడు బుసినే శ్రీరాములు ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు. వారు మాట్లాడుతూ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి రాష్ట్రంలో పేదల కోసం అభివృద్ధి కోసం పరిపాలనకు ఆదర్శంగా నిలిచారని ఆయన సేవలు ఎల్లప్పుడూ గుర్తుండిపోతాయని పేర్కొన్నారు. మాజీ సొసైటీ చైర్మన్ డేగలహాల్ మల్లికార్జున, సర్పంచులు దాసరి గోవిందరాజులు, ప్రేమ్ కుమార్, ఎంపీటీసీలు భీమలింగ,సుంకన్న కర్నూలు జిల్లా పంచాయతీరాజ్ వింగ్ అధ్యక్షులు ఓబులేష్, మండల కో కన్వీనర్ సత్తిరెడ్డి, మాజీ ఎంపీటీసీ మల్లికార్జున మరియు వైసీపీ నాయకులు ధర్మేంద్ర, శేఖన్న,మహానంది,చెరువు తిమ్మప్ప, వీరప్ప, రామచంద్ర పాల్గొన్నారు.

## పేదల హృదయాల్లో వైయస్సార్ కు సుస్థిర స్థానం..!



**పెద్దకడబూరు, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి పేదల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారని వైసీపీ మండల కన్వీనర్ బాపురం రామ్మోహన్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రమైన పెద్దకడబూరులో మంగళవారం వైయస్సార్ 16వ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. స్థానిక బస్టాండ్ ఆవరణంలో ఉన్న వైయస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు వైయస్సార్ చేసిన సేవలు మరువలేమని ఎప్పటికీ గుర్తుండిపోతాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల వైసిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉత్సవాలు విజయవంతం చేసిన అధికారులకు అభినందనలు

**: తహసిల్దార్ నారాయణరెడ్డిని సన్మానించిన ఉత్సవ కమిటీ సభ్యులు శీనయ్య మల్లారెడి**



**బనగానపల్లె రూరల్, సెప్టెంబర్ 02, ప్రభాతవార్త:** గణేష్ ఉత్సవాలు విజయవంతం కావడానికి ప్రధాన పాత్ర పోషించిన పోలీసులకు గణేష్ ఉత్సవ కమిటీ గౌరవ సలహాదారులు టంగుటూరి శీనయ్య, అధ్యక్షులు మల్లారెడ్డి, కోడి నాగేష్ బాబు, టీచర్ నాగరాజు, ప్రతాప్ కలిసి బనగానపల్లె తహసిల్దార్ బత్తుల నారాయణరెడ్డి, విద్యుత్ శాఖ అధికారులకు దృశ్యాలువ తో సన్మానించడం జరిగింది. నిమజ్జన సమయంలో సహకరించిన ప్రభుత్వ అధికారులకు గణేష్ ఉత్సవాలు విజయవంతం కావడానికి విద్యుత్, తహసిల్దార్ తదితర శాఖ అధికారులు ఎంతగానో కృషి చేయడం జరిగిందిని వారి సేవలను టంగుటూరి శీనయ్య కొనియాడారు. ప్రభుత్వ అధికారుల సమన్వయంతోనే ఏదైనా సాధ్యపడుతుందని ఇందుకు ప్రజలు భక్తులు కూడా సహకరించడం జరిగిందన్నారు. కూరగాయల శేఖర్, ఆయిల్ శీను,యాగంటి పల్లె సుధాకర్, బత్తుల భాస్కర్ రెడ్డి, సీనియర్ న్యాయవాది నాగేంద్రారెడ్డి, తలారి తిరుమలయ్య, రాంబాబు, హర్ష హరి, బాలకృష్ణ, ఖాదర్, మద్దిలేటి పాల్గొన్నారు.

## మహానేత డా. వైఎస్సార్ వర్ధంతి



**కర్నూలు అర్బన్, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:** దివంగత మహానేత, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్. వైయస్.రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా పాణ్యం నియోజకవర్గ పరిధిలోని షరీన్ నగర్ లో ఉన్న "వైఎస్సార్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన వైయస్సార్సీపి నంద్యాల జిల్లా అధ్యక్షులు మరియు పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ వైయస్సార్ పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేత అని, ఆయన ఆశయాలతోనే ముందుకు వెళ్తున్నామని తెలిపారు.స్థానిక నాయకులు, డిప్యూటీ మేయర్ మరియు కార్పొరేటర్లు, అనుబంధ విభాగాల రాష్ట్ర మరియు జిల్లా, నియోజకవర్గ అధ్యక్షులు వివిధ హోదాలలో ఉన్న పార్టీ అధ్యక్షులు, వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఇంగలదహాల్ ఎల్.ఎల్.సి 214-400కి.మీ వద్ద కాలువ వంతెన వెడల్పు పెంచాలి..

**హోళగుంద, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని ఇంగలదహాల్ గ్రామంలో ఉన్న రైతులు,యువకులు ఎల్.ఎల్.సి కాలువ 214/400 కి.మీ.వద్ద వంతెన వెడల్పు పెంచాలని ఎల్.ఎల్.సి కాలువ ఎస్.ఈ నారాయణ నాయక్, సూపర్వైజర్, డివిజనల్ ఇంజనీర్లను కోరారు.రైతులు మాట్లాడుతూ మా గ్రామానికి 1945లో ఈ కాలువ నిర్మించే సమయంలో ఇక్కడ ఈ వంతెన నిర్మాణం చేపట్టారు.కానీ వెడల్పు తక్కువగా నిర్మించారు.కానీ ఈ వంతెన మీదుగా ట్రాక్టర్లు, ఎద్దుల బండ్లు,ఇతర వ్యవసాయ వాహనాలు వెళ్ళడానికి చాలా ఇబ్బందిగా ఉంది.ఈ కాలువ అవతల కొన్ని వందల ఎకరాల పొలాలకు ఈ వంతెన మీదుగానే వెళ్ళాలి. కానీ వ్యవసాయ సంబంధించిన వాహనాలు వెళ్ళడానికి లేకపోవడంతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చాలా సార్లు ఎద్దుల బండ్లు కూడా అటునుండి తీసుకు వచ్చే సమయంలో కాలువలో పడిపోవడం కూడా జరిగిందని చాలా ప్రమాదాలు కూడా జరిగాయని కావున మా గ్రామ రైతుల పొలాలను దృష్టిలో ఉంచుకుని వంతెన వెడల్పును పెంచి రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలని కోరారు ఇదే విషయం 2017లోనే సంబంధించిన అధికారులకు తెలియజేశం అని ఎవరు పట్టించుకోలేదని కావున మా ఈ వంతెన వెడల్పును పెంచాలని కోరారు. ఎస్.ఈ గారు స్పందిస్తూ ఈ విషయంపై ఎల్.ఎల్.సి.బోర్డ్ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మాజీ సర్పంచ్ చంద్రన్న,గ్రామ రైతులు రంగారెడ్డి,వన్నూర్ సాబ్, మాబుసాబ్, సిద్ధప్ప, పక్కీరమల్లేష్, ముని, కర్ణ విరేష్, కేసిటీఆర్ యూత్ సభ్యులు చంద్రశేఖర్, పండు హనుమంతు, సుభాన్, ఉపసర్పంచ్ మహన్తేష్, రఫిక్ యువకులు పాల్గొన్నారు.

ADONI MUNICIPALITY
e-Procurement Tender Notice
Roc.No.23/2025-26-E1 Dated: 29-08-2025.
Invites Tender Notice under General Funds
Down loading Start date and Time : 01-09-2025 @ 10.00 AM
Down loading End date and Time : 09-09-2025 @ 3.00 PM
For further details the tenderer may visit e-procurement platform on www.tender.apeprocurement.gov.in. or Cell No.98499 05859
Commissioner
Adoni Municipality.

## పుట్టిన ఊరు రుణం తీర్చుకుంటా..

**– ముద్దనగేరి గ్రామాభివృద్ధికి కృషి చేస్తా – తెలుగుదేశం పార్టీ రైతు కమిటీ రాష్ట్ర కార్యదర్శి సి.నారాయణరెడ్డి – గ్రామంలో మోక్షరాగ్ని చర్చి నిర్మాణానికి రూ.50 వేలు విరాళం అందజేత**



**ఆలూరు, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త;** తాను పుట్టిన ఊరైన ముద్దనగేరి గ్రామం రుణం తీర్చుకుంటానని, గ్రామాభివృద్ధికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని తెలుగుదేశం పార్టీ రైతు కమిటీ రాష్ట్ర కార్యదర్శి సి.నారాయణ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ముద్దనగేరి గ్రామంలో మోక్షరాగ్ని చర్చి నిర్మాణం కోసం తెలుగుదేశం పార్టీ రైతు కమిటీ రాష్ట్ర కార్యదర్శి సి.నారాయణరెడ్డి, ఆయన సోదరుడు శ్రీనివాసరెడ్డిలు రూ.50 వేలు చెక్కును చర్చి పెద్దలకు అందించారు.ఆయన మాట్లాడుతూ గ్రామంలో చర్చి, ఆలయాల నిర్మాణం వల్ల ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంటుందన్నారు. గ్రామాభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానని తెలిపారు. ప్రతిఒక్కరూ ఆధ్యాత్మిక చింతనతో మెలగాలన్నారు. జన్మనిచ్చిన తల్లిదండ్రులను, పుట్టిన ఊరును మరిచిపోరాదన్నారు. చర్చి కమిటీ సభ్యులు ఆరోగ్యస్వామి, అబ్రహం, దావీదు, థామస్, అంతయ్యలు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజల గుండెల్లో వైఎస్సార్ స్థానం సుస్థిరం..

**– వైఎస్సార్సీపీ జెడ్పీటీసీ కిట్టు, నాయకులు లుముంబా, ప్రభాకర్‌రెడ్డి**



**దేవనకొండ, సెప్టెంబర్02, ప్రభాతవార్త;** ప్రజల గుండెల్లో దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి స్థానం సుస్థిరమని దేవనకొండ వైఎస్సార్సీపీ జెడ్పీటీసీ కిట్టు, నాయకులు లుముంబా, ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 16 వర్ధంతి వేడుకలు మంగళవారం మండలకేంద్రమైన దేవనకొండలో ఘనంగా నిర్వహించారు. బస్టాండు దగ్గర ఉన్న వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి వారు నివాళులు అర్పించారు. వారు మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రజల కోసం చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. వైఎస్సార్ దూరమై 16 ఏళ్లు గడిచినా నేటికీ ప్రజల హృదయాల్లో నిలిచిపోయాడన్నారు. వైఎస్సార్ ఆశయ సాధనకై ప్రతిఒక్కరూ కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. వైఎస్సార్సీపీ నాయకులు నారాయణరెడ్డి, సర్పంచ్ అరుణ్‌కుమార్, కొత్తపేట బాబు, యూసుఫ్, చంద్రన్న, ఆనంద్, కబీర్, ఈరన్న, మల్లికార్జున, రాజు, అంజి, జయన్న పాల్గొన్నారు.

## ఉర్దూ యూనివర్శిటి పీజీ సెమిస్టర్ ఫలితాలు విడుదల



**కర్నూలు విద్య, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:** డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్శిటిలో గత ఏప్రిల్ నెలలోజరిగిన పీజీ రెండు మరియు నాల్గవ సెమిస్టర్ ఎంఏ ఉర్దూ, ఎం ఏ ఇంగ్లీషు, ఎం ఏ ఎకనామిక్స్, ఎం ఎస్సీ కంప్యూటర్ సైన్స్, ఎం ఎస్సీ బాటని, ఎం ఎస్సీ జువాలాజి, ఎం ఎస్సీ ఇండస్ట్రీయల్ కెమిస్ట్రి, ఎం బి ఏ, ఎం సి ఏ పరీక్షల ఫలితాలను మంగళవారం ఇంచార్జ్ వైస్ చాన్సులర్ ప్రొఫెసర్ వి లోకనాథ విడుదల చేశారు. విద్యార్థులు తమ ఫలితాలను యూనివర్శిటి వెబ్‌సైట్ హెచ్‌టిటిపిఎస్/ఏహెచ్‌యుయుకె.ఏసీ.ఇన్/ నుండి పొందగలరని వారు తెలిపారు. ఫలితాల విడుదలకు కృషిచేసిన ఎగ్జామినేషన్ విభాగం సిబ్బందిని వారు అభినందించారు.ఇంచార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ మహబూబ్ బాషా, ఎగ్జామినేషన్ విభాగపు సైన్స్ కో ఆర్డినేటర్ డాక్టర్ ఎం నబియా సుల్తానా, ఆర్ట్స్ కో ఆర్డినేటర్ డాక్టర్ బి వెంకటప్ప, సిబ్బంది బి మురళి, మరియా ఖాతున్ పాల్గొన్నారు.

## కోడుమూరులో ఘనంగా వైఎస్సార్ వర్ధంతి వేడుకలు



**కోడుమూరు, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :** దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్ రాజశేఖరరెడ్డి 16వ వర్ధంతి వేడుకలు మంగళవారం కోడుమూరులో ఘనంగా జరిగాయి. స్థానిక వైసీపీ కార్యాలయంలో మండల వైసీపీ కన్వీనర్ బి.రమేష్ నాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు వైసీపీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కోడుమూరు వైసీపీ జడ్పీటీసీ సభ్యులు బరుసు రఘునాథ్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా వైఎస్సార్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. వైసీపీ శ్రేణులు వైఎస్సార్ అమరహే రంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో వైసీపీ నాయకులు రఘునాథ్‌రెడ్డి,రమేష్ నాయుడులు మాట్లాడారు. రాష్ట్రంలో వైఎస్సార్ హయమంతా సువర్ణ యుగ పాలన సాగిందన్నారు. పేద బడుగు,బలహీన వర్గాల ప్రజలకు అండగా నిల్చారన్నారు. స్థానిక వైసీపీ నాయకులు గుజరాతి ప్రవీణ్‌కుమార్, మల్లారెడ్డి, క్రిష్టారెడ్డి, రవికుమార్‌రెడ్డి, కురువ మాదులు, లింగమయ్య, లింగమూర్తి, రాఘవేంద్ర, పరమేష్, జగధీష్, వీరన్న, ప్రసాదరెడ్డి, వెంకట్రావు, ఆనంద్, శ్రీకాంత్, రవిశంకర్, నాగప్ప, శివరాముడు, ఆకుల రవి, కట్టెల శ్రీను, లక్ష్మీప్రసాద్, శ్యాం, సురేష్ పాల్గొన్నారు.

## జనహృదయ నేత వైఎస్సార్..

**– వైఎస్సార్సీపీ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, మండల కన్వీనర్ రామిరెడ్డి**



**హాలహర్వి, సెప్టెంబర్02, ప్రభాతవార్త;** జన హృదయనేత దివంగత నేత, మాజీ ముఖ్య మంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని వైఎస్సార్సీపీ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, మండల కన్వీనర్ రామిరెడ్డి అన్నారు. దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా మంగళవారం హాలహర్విలో ఘనంగా నిర్వహించారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రజల కోసం చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. రైతుల సంక్షేమం కోసం ఉచిత విద్యుత్ పథకాన్ని ప్రవేశపెట్టిన ఘనత వైఎస్ రాజశేఖర్‌రెడ్డికే దక్కిందని, ఆయన సేవలను కొనియాడారు. పేద ప్రజల కోసం ఆరోగ్యశ్రీ, జలయజ్ఞం, రైతు రుణమాఫీ తదితర సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వైఎస్సార్ ప్రజల్లో చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. వైఎస్సార్సీపీ నాయకులు బాపురం చెన్నప్ప, గూళ్యం వీరేశప్ప, యల్లప్ప, మాజీ ఎంపీటీసీ తిమ్మప్ప, బసవరాజు పాల్గొన్నారు.

## గూడూరులో ఘనంగా వైఎస్సార్ వర్ధంతి వేడుకలు



**గూడూరు,సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :** గూడూరు పట్టణంలో దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్ రాజశేఖరరెడ్డి 16వ వర్ధంతి వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ముందుగా స్థానిక వైఎస్సార్ విగ్రహంకు వైసీపీ నాయకులు పూల మాలలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం జరిగిన సమావేశంలో వైసీపీ నాయకులు మాట్లాడారు. రాష్ట్రంలో వైఎస్ రాజశేఖరరెడ్డి హయంలో జరిగిన అభివృద్ధి దేశంలో ఎక్కడా కూడా జరుగలేదన్నారు. పేద ప్రజలకు విద్య, వైద్యం అందుబాటులో ఉండేందుకు కోట్లాది రూపాయలను వెచ్చించి ప్రజల నుంచి విశేషస్పందనను సంపాదించుకున్నారన్నారు. అనేక సంక్షేమ పథకాలను సాధించి అన్ని వర్గాల ప్రజల మదిలో చిరస్మరణీయులుగా నిల్చారని గుర్తుకు చేసుకున్నారు. కోడుమూరు వైసీపీ ఇంచార్జ్ ఆదిమూలపు సతీష్, స్థానిక వైసీపీ నాయకులు జె.వెంకటేశ్వర్లు,పిఎస్ అస్లాం, ఎల్.వెంకటేశ్వర్లు, క్రిష్టారెడ్డి, ఎల్లారెడ్డి, కుమార్, విజయుడు, నందకిశోర్, వెంకటేశ్వరరెడ్డి, భాస్కరరెడ్డి, మహేశ్వరరెడ్డి, జిల్లా కార్మిక శాఖ కార్యదర్శి దౌలత్, దివాకర్‌రెడ్డి, తిమ్మారెడ్డి, రఘురాంరెడ్డి, హబీబ్, గంగాధర్, సత్యాలు, ప్రతాప్, అంజి, మద్దిలేటి, మధు పాల్గొన్నారు.

## వైభవంగా మారెమ్మతల్లి తిరునాల ఉత్సవాలు



**క్రిష్ణగిరి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :** మండల పరిదిలోని పుట్లూరు గ్రామంలో మంగళవారం రోజు మారెమ్మతల్లి తిరునాల ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి.అత్యంత భక్తి శ్రద్దలతో అమ్మవారి ప్రసాదంను బోనం ఎత్తుకొని మహిళలు ఊరేగింపుగా మేళతాళాలతో ఉత్సవాలు జరపుకుంటూ అమ్మవారికి నైవేద్యంను సమర్పించారు.బలి కార్యక్రమంను నిర్వహించారు. ఈ ఉత్సవాలను తిలకించడానికి జిల్లా నలుమూలల నుంచి భక్తులు తరలి వచ్చారు.వచ్చిన భక్తాదులకు తీర్థప్రసాదం వితరణ కార్యక్రమాలతో పాటు అన్నదానం నిర్వహించారు. తిరునాల సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

## ఘనంగా వైయస్ఆర్ వర్ధంతి వేడుకలు

**–పేద ప్రజల ఆశాజ్యోతి వైయస్ఆర్**



**పాములపాడు రూరల్, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:** పాములపాడు మండల కేంద్రంలో మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత వైయస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి వేడుకలు వైసీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. వైయస్ ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. వైసీపీ మండల కన్వీనర్ టి నాగరాజు మాట్లాడుతూ వైయస్ఆర్ రైతులకు ఉచిత కరెంటు, రుణమాఫీ చేసి రైతుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి పోయారన్నారు. చెలిమిల్ల సర్పంచ్ కోట్ల చంద్రారెడ్డి, ఎంపీటీసీ సురేష్, వివిధ గ్రామాల వైసీపీ నాయకులు మాలిక్ బాషా,అంబయ్య,నరసింహులు,శివలింగం,చరణ్‌కుమార్, గోపాల్, బాలు నాయక్, కమలాకర్, శేఖర్,లింగస్వామి,స్వామిదాసు,బండివెంకటేశ్వర్లు,మధు,వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

## పేదల గుండెల్లో చెరగని ముద్రవేసుకున్న వైఎస్.రాజశేఖరరెడ్డి



**ఆలూరు రూరల్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త :** పలు సంక్షేమపథకాలు అమలు చేసి పేదల గుండెల్లో దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి చెరగని ముద్రవేసుకుని చిరస్మరణీయుడిగా నిలిచారని ఆలూరు ఎంఎల్ఏ సోదరుడు బుసినే వెంకటేష్ కొనియాడారు. మంగళవారం ఆలూరు ఎంఎల్ఏ బుసినే విరుపాక్షి ఆదేశామేరకు వైఎస్ఆర్ వర్ధంతిని పురస్కరించుకుని మండలకేంద్రమైన ఆలూరులో వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.వెంకటేష్ మాట్లాడుతూ రైతుసంక్షేమానికి పెద్దపేట వేశారన్నారు. కులమతాలు పార్టీలకు అతీతంగా అందరికీ ప్రభుత్వ పథకాలు అందజేసిన ఘనత వైఎస్ఆర్‌కే దక్కుతుందన్నారు. ఆలూరు మండల కన్వీనర్ మల్లికార్జున, కో కన్వీనర్ వీరేష్, జిల్లా రైతుసంఘం అధ్యక్షులు వెంకటేశ్వర్లు, భాస్కర్‌నాయుడు, యువనాయకులు, వార్డుమెంబరు వరుణ్‌రాజు, సాయి, వైకాపా జెడ్‌పిటిసి, రాష్ట్ర కమిటీ సభ్యులు,జిల్లాకమిటీసభ్యులు, జెడ్‌పిటిసి, కన్వీనర్, ఎంపిపి,తాలుకా కార్యవర్గసభ్యులు, మండల కార్యవర్గసభ్యులు, వైకాపా నాయకులు, బివిఆర్ అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి



**హోళగుంద, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :** వైఎస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతిని మండల వైఎస్ఆర్సిపి నాయకులు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన హోళగుంద లోని స్థానిక తేరు బజారులో ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ షఫీ ఉల్లా జిల్లా ఉపాధ్యక్షులు ఎస్కే గిరి సర్పంచ్ తనయుడు పంపపతి వైఎస్ఆర్సిపి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మంగళవారం వారు మాట్లాడుతూ2004 మేలో జరిగిన 12వ శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికస్థానాలు సాధించడంతో అదివరకే పార్టీలో పేరు సంపాదించిన వై.ఎస్.రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రి పీఠాన్ని దక్కించుకున్నారన్నారు. 2009 ఏప్రిల్‌లో కూడా కాంగ్రెస్ పార్టీ మెజారిటీ స్థానాలలో విజయం సాధించడానికి కృషిచేసి వరుసగా రెండో పర్యాయం ముఖ్యమంత్రి బాధ్యతలు చేప ట్టారని వారు తెలియజేశారు. చంద్ర దేవన్న ఇమ్రాన్ రఫీక్ రామకృష్ణ శివన్న హనుమప్ప నాయక్ మొహమ్మద్ రహమతుల్లా లక్ష్మన్న వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## జిల్లాతోనే ఆదోని అభివృద్ధి సాధ్యం..



**ఆదోని, సెప్టెంబరు 2, ప్రభాతవార్త :** ఆదోని అభివృద్ధి జరగాలంటే ఆదోనినీ జిల్లాగా చేస్తేనే అభివృద్ధి జరుగుతుంది ఆదోని జిల్లా సాధన ఐక్యవేదిక కన్వీనర్ నూర్ అహ్మద్ అన్నారు ఆదోని జిల్లా ఏర్పాటు చేయాలనే డిమాండుతో వివిధ పార్టీల సంఘాల నాయకులు విద్యార్థి సంఘాల నాయకులు ప్రజాసంఘాల నాయకులు ఆదోని ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి తర్వాత ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. సబ్ కలెక్టర్ కార్యాలయ అధికారికి ఆదోని ప్రాంతాన్ని ఆదోని జిల్లాగా ఏర్పాటుచేయాలని వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. వివిధ సంఘాల నాయకులు కార్యకర్తలు వందలాదిగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం హర్షణీయం. ఇది కేవలం ఆరంభం మాత్రమే. ఖచ్చితంగా రాబోయే రోజుల్లో ఆదోని జిల్లా కోసము మరింత తీవ్ర ఉద్యమం చేయబోతున్నాము .ఇప్పటికే అన్ని సంఘాలను సంప్రదించాము. రాబోయే రోజుల్లో ఆదోని జిల్లా ఉద్యమాన్ని ప్రతి ఇంటికి తీసుకెళ్తామని మనవి చేసుకుంటున్నాము. అన్నిరంగాలలో తీవ్రంగా నష్టపోయిన ఆదోని ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలంటే ఆదోని జిల్లా ఏర్పాటు మాత్రమే శరణ్యం కాబట్టి ప్రభుత్వం వెంటనే ఆదోని జిల్లా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నాం .లేనియెడల ఈ ఉద్యమం మరింత తీవ్రంగా రూపు దాల్చి ఆదోని జిల్లా సాధించేవరకు పోరాడతామని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాము. ఈ కార్యక్రమంలో ఆదోని జిల్లా సాధన ఐక్యవేదిక కన్వీనర్ ఎ.నూర్ అహ్మద్ ,ఏపీ ఎన్జీవోస్ అధ్యక్షురాలు ఉషారాణి, సిపిఐ నాయకులు అజయ్ బాబు, వీరేష్ , ఎమ్మార్పీఎస్ నాయకులు హనుమంతు,గిడ్డయ్య,బాలస్వామి, జగన్ కాంగ్రెస్ నాయకులు నూర్ మొహమ్మద్ పిఓడబ్ల్యు రాష్ట్ర అధ్యక్షురాలు సుజ్ఞానమ్మ సి.పి.యు.ఎస్.ఐ నాయకులు కోదండ,బీసీ నాయకులు దస్తగిరి నాయుడు, యస్ డి పి ఐ సద్దాం, యం హెచ్ పిఎస్ నరేంద్ర యాదవ్, సద్దాం, హాఫీజ్, యన్ టి యఫ్ మోపిరి సూర్య విద్యార్థి సంఘాల తరపున డిఎస్ఎఫ్ నాయకులు ఉదయ్ పిడిఎస్ఓ నాయకులు తిరుమల, ఆర్.పి.ఎస్.ఎఫ్. నాయకులు బాలు,బిఎస్ పి శాంతకుమార్, సిపిఐ యంయల్ మల్లికార్జున,ప్రగతిశీల ప్రజాస్వామ్య మహిళా సంఘం శ్రీమతి మణి,కర్నూలు ఫ్యాప్టో అధ్యక్షులు భాస్కర్, ఆర్ యు.పిపి నాయకులు ప్రేమ్ కుమార్, ఎసియుసిఎ ఆనందరాజు, శ్రీధర్, లబ్బైక్ యూత్ మన్సూర్,ఖాదర్ సమాజ సేవకులు ఆదినారాయణ రెడ్డి, దాదా, హెచ్ఆర్ సి శ్రీనివాసులు మరియు ఉపాధ్యాయులు, వివిధ శాఖల యన్జీఓస్, ఉద్యోగులు వివిధసంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంక్షేమ ప్రధాత వైయస్ఆర్



**కొత్తపల్లె, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:** పేదల గుండెల్లో చిరకాల స్థానం సంపాదించుకున్న దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి సంక్షేమ ప్రధాత అయ్యాడని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కె సుధాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో వైఎస్సార్ 16వ వర్ధంతి సంరద్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు.ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో వైయస్ రాజశేఖర్‌రెడ్డి రైతులు పడే కష్ట నష్టాలను చూసి రైతు రుణమాఫీ పథకం ప్రవేశ పెట్టాడన్నారు. మండల కేంద్ర ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణి చేశారు. శివపురం ఎంపిటిసి శివన్న, కో అప్సన్ మెంబర్ మహమ్మద్ గౌస్, మాజీ మండల ఉపాధ్యక్షులు మా బాష, వైసీపీ నాయకులు నారాయణరెడ్డి, చింతమాను శ్రీనివాసులు యాదవ్, రవీంద్రారెడ్డి, రహమతుల్లా, గణముల పరుశురాముడు, సిహెచ్ రమేష్‌బాబు, మునిరంగ పాల్గొన్నారు.

# ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి



**ఆదోని సెప్టెంబర్ 02 ప్రభాతవార్త.**
దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని ఆదోని పట్టణంలో వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో బ్లడ్ క్యాంపు అలాగే ఏరియా హాస్పిటల్ లో పండ్లు పాలు బ్రెడ్లు పంచడం జరిగింది అనంతరం వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయం నుంచి పాద నడకతో నిర్మల్ టాకీస్ బీమాస్ సర్కిల్ శ్రీనివాస్ భవన్ సర్కిల్ మీదుగా వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వరకు పాదయాత్రగా వెళ్లి దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం కు పూలమాలు లేసి నివాళులర్పించడం జరిగింది అనంతరం మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి. ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి చేసిన అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రజలు నేటికీ మరువలేరని ఆరోగ్యశ్రీ ఫీజు రియంబర్స్మెంట్ పేదలకు పక్కా ఇల్లు విద్యార్థులకు వృద్ధులకు మహిళలకు అన్ని వర్గాల కార్మికులకు అండగా నిలబడి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలబడి చెరగని ముద్రగా ప్రజల మనసులో స్థాయిగా ఉండిపోయారు మరి ఆయన తనయుడు అయినటువంటి వైయస్ జగన్మోహన్ రెడ్డి తండ్రి బాటలో నడుస్తూ తండ్రి ఆశయ సాధనలో పాలుపంచుకొని ప్రజలకు దళారి వ్యవస్థ లేకుండా నేరుగా ప్రజల కే సంక్షేమ పథకాలు అందిస్తూ పరిపాలన అందించినటువంటి గొప్ప నాయకుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మల్ల ఈరోజు చూస్తా ఉన్నాం. మన ఆదోని విషయానికొస్తే ఇక్కడ ఉన్నటువంటి ఎమ్మెల్యే అభివృద్ధి దేవుడేరిక గుంతల మయమైన రోడ్లు చూస్తే ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు ప్రయాణం చేయలేక అల్లాడిపోతున్నారు ఇలాంటి వ్యక్తుల్ని అసెంబ్లీకి పంపిస్తే మాటల గారడి తప్ప చేతల శూన్యం అన్నారు వైఎస్ఆర్సిపి పార్టీ కార్యకర్తలకు అభిమానులకు నాయకులకు ఎవరు అన్యాయం చేసిన వారిని వదిలిపెట్టే సమస్య లేదు కచ్చితంగా వాళ్ళు మూల్యం చెల్లించక తప్పదు అధికారులైనా పార్టీలైన గుర్తుపెట్టుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చంద్రకాంత్ రెడ్డి వైఎస్ఆర్సిపి ఆదోని పార్టీ పట్టణ అధ్యక్షుడు బి దేవా మండల పార్టీ అధ్యక్షుడు గుర్నాథ్ రెడ్డి యూత్ అధ్యక్షుడు నల్లారెడ్డి టౌన్ సెక్రెటరీ మాదిరిగేరి నల్లారెడ్డి మున్సిపల్ చైర్మన్ లోకేశ్వరి వైస్ చైర్మన్ నర్సింలు వైస్ ప్రెసిడెంట్ నారి టౌన్ ప్రధాన కార్యదర్శి గంగాధర్ టౌన్ ప్రధాన కార్యదర్శి తాయన్న సన్నీ అశోక్ సోము తమన్న అడ్వకేట్ జీవన్ నాగరాజ్ రంగస్వామి సూరి సోమనాథ్ ఉచిరప్ప బాబా గణేష్ గోవిందు మహేష్ పరిగెల నారాయణ కామాక్షి తిమ్మప్ప ఎస్సీ సెల్ టౌన్ ప్రెసిడెంట్ ఏసోబు కౌన్సిలర్ ఫయాజ్ అశోక్ కౌన్సిలర్ చలపతి రాయుడు కేశవరెడ్డి రాజకుమార్ ఈరన్న సోమేశు భీమన్న ఆనంద్ గోవిందు తార్నాద్ అశోక్ జులేఖ సుగుణ లక్ష్మి శ్రీదేవి అన్నపూర్ణ రామలింగేశ్వర యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# ఎరువుల దుఖాణాలపై.. పోలీసు దాడులు

**- అధిక ధరలకు విక్రయించారని కేసు నమోదు**
**- సిబ్బందిపై దాడి చేయడంపై నిరసనగా దుఖాణాలు బంద్**
**- ప్రభుత్వ ఆదేశాలతోనే దాడులు - ఎస్.ఐ వివరణ**



**కోడుమూరు,సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :**
కోడుమూరు పట్టణంలో ఉన్న ఎరువుల దుఖాణాలపై మంగళవారం పోలీసులు మెరుపుదాడులు చేశారు. ఈ దాడుల సందర్భంగా ఎరువుల డీలర్ల దగ్గర ఉన్న బిల్లు బుక్కులు,రికార్డులను తీసుకెళ్లారు. రైతులకు విక్రయించే ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తున్నారన్న సమాచారంపై రాష్ట్ర వ్యాప్తంగా కూటమి ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకు కోడుమూరు పట్టణంలో ఉన్న ఎరువుల డీలర్ల దుఖాణాలపై దాడులు చేశామని పోలీసులు తెలిపారు. ఈ దాడులల్లో స్థానిక లక్ష్మీ ఫర్టిలైజర్ దుఖాణంలో రైతులకు యూరియా ఎరువులను ఎమ్మార్పీ ధర కంటే అధిక రేటుకు విక్రయించారన్న విషయాన్ని పోలీసులు గుర్తించారు. ఈ మేరకు ఆ దుఖాణంపై రైతు ఇచ్చిన ఫిర్యాదుతో తాము కేసు నమోదు చేశామని కోడుమూరు ఎస్.ఐ డి.ఎర్రిస్వామి తెలిపారు. రైతులకు విక్రయించే ఎరువుల ధరలకు ఎమ్మార్పీ ధరల కంటే విక్రయిస్తే వాటిపై తనకు నేరుగా ఫిర్యాదు చేయాలని రైతులకు సూచించారు.

**అడ్డోచ్చిన సిబ్బందిపై దాడి చేయడంతో నిరసనగా మూత పడిన దుఖాణాలు :**
పట్టణంలో మంగళవారం ఎరువుల దుఖాణాలపై స్థానిక పోలీసులు ఆకస్మాతుగా జరిపిన మెరుపు దాడులతో డీలర్లు బెంబేల్లేత్తారు. ఈ దాడుల సందర్భంగా పోలీసులు డీలర్లకు చెందిన దుఖాణాలు, గొడౌన్లను తనిఖీ చేశారు. వీటిలో భాగంగా స్థానిక విజయలక్ష్మీ ఫర్టిలైజర్ దుఖాణాన్ని తనిఖీ చేసే సమయంలో అక్కడున్న సిబ్బంది చిన్నాభాయి నుంచి సరైన సమాచారం ఇవ్వలేదనే కారణంతో మండి పడ్డిన పోలీసులు చితకబాదారు. తమ దుఖాణాలపై దాడులు చేయండి కానీ ఇక్కడున్న సిబ్బందిపై దాడి చేయడం ఏమిటని డీలర్లు ప్రశ్నిస్తున్నారు. ఈ మేరకు పోలీసుల చర్యలను నిరసిస్తూ సాయంత్రం వరకు దుఖాణాలను మూతవేసుకోవడంతో ఎరువుల కోసం వచ్చిన రైతులు పలు ఇబ్బందులకు గురయ్యారు.

## స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో సింగిల్ విండో చైర్మన్ కు ఘన సన్మానం

**: టిడిపి లో పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుంది : పస్పిల్ మున్నా**



**ఆత్మకూరు సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :**
ఆత్మకూర్ సింగిల్ విండో చైర్మన్ గా నియమితులైన షాబుద్ధిన్ కి ఆత్మకూర్ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆత్మకూర్ స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ పస్పిల్ మున్నా గౌరవ అధ్యక్షులు రేడియం నూర్ టిడిపి మండల సీనియర్ నాయకులు శివ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ లో అహర్నిశలు కష్టపడి పని చేసిన ప్రతి ఒక్కరికి శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆశీస్సులతో కష్టపడిన నాయకులకు నామినేటెడ్ పదవుల్లో అవకాశం దక్కుతుందని తెలియజేశారు శ్రీశైలం నియోజకవర్గం లో మైనార్టీలను రాజకీయంగా అభివృద్ధి చేసి కూటమి అమలు చేసే సంక్షేమ పథకాలను అన్ని సామాజిక వర్గాల ప్రజలకు సమన్యాయం చేస్తూ ముందుకు వెళ్తున్న ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అని తెలిపారు ముఖ్యంగా మైనార్టీల అభ్యున్నతి కోసం పాటుపడుతూ సింగిల్ విండో చైర్మన్ పదవి మైనార్టీలకు హర్షించదగ్గ విషయమని చెప్పారు శ్రీశైలం నియోజకవర్గం అభివృద్ధి ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి తోని సాధ్యమవుతుందని సూచించారు ఈ కార్యక్రమంలో తైక్వాండో గౌరవ అధ్యక్షులు నాయబ్.సయ్యద్. అసదుల్లా, గౌస్ పీరా,సాదిక్ తదితరులు పాల్గొన్నారు

## రేణుక ఎల్లమ్మకు పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి పూజలు



**వెల్దుర్తి,సెప్టెంబర్2,ప్రభాతవార్త**
వెల్దుర్తి పట్టణ సమీపంలో వెలసిన రేణుక ఎల్లమ్మ అమ్మవారిని మంగళవారం పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి ప్రత్యేక పూజలు చేశారు.వైకాపా సీనియర్ నాయకులు బొమ్మన పెద్దిరెడ్డి ఎల్లమ్మ అమ్మవారికి మొక్కు తీర్చే కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యేను ఆహ్వానించడంతో ఆమె వెల్దుర్తికి క్రిష్ణగిరి ఎంపిపి కంగాటి వెంకటరామిరెడ్డితో కలిసి చేరుకున్నారు.ఆలయ అర్చకులు ఆమెను ఆలయ లాంఛనాలతో స్వాగతం పలికి అమ్మవారికి పూజలు జరిపించి తీర్థప్రసాదాలు అందించారు.అనంతరం మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి బొమ్మనపెద్దిరెడ్డి,బొమ్మనరవిరెడ్డి,కంగాటి వెంకటరామిరెడ్డితో కలిసి విందు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పత్తికొండలో నీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు

**పత్తికొండ,సెప్టెంబర్ 2,ప్రభాతవార్త:**
పట్టణంలో గత ఐదు రోజులుగా నీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. నీటి సమస్యపై సంభంధింత ఆర్ఢబ్ల్యూఎస్ అధికారులు, గ్రామ పంచాయితీ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని, బయటి వ్యాపారస్తుల నుండి నీటిని రూ.300 నుండి రూ.400 వరకు పెట్టి కొనాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని సామాన్య మానవులు నీటిని కొనలేక అనేక ఇబ్బందులు ఎదుర్కోంటున్నారని ప్రజా సంఘాలు ఆంధోళనల వ్యక్తం చేస్తున్నారు. గ్రామ పంచాయితీ అధికారులు నీరు అధిగో వస్తున్నాయి ఇదిగో వస్తున్నాయి అని చెబుతు ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారని, నిలదీస్తే విధ్యుత్ సమస్య అని ప్రజలను తప్పుదోమ పట్టిస్తున్నారని స్తానికులు తెలిపారు. దాదాపుగా పట్టణంలో 35 వేల జనాభా ఉందని నీటి సమస్యతో పడుతున్న ఇబ్బందులు అంతి ఇంత కాదని ఇప్పటికైన సంభంధిత జిల్లా ఉన్నతాధికారులు స్పందించి మేజర్ గ్రామ పంచాయితీలో ఉన్న సమస్యను పరిష్కారించాలని పలువురు కోరారు.



# ఇజ్రాలా అగడాలకు తట్టుకోలేక పోతున్నాం

**: సిఐ కార్యాలయం వద్ద వ్యాపారుల దర్నా**
**: పోలీసుల ఎదుట ఇజ్రాలు**
**: చర్చలు జరిపిన సిఐ**




**కోవెలకుంట్ల, సెప్టెంబరు 2,ప్రభాతవార్త**
దసరా పండుగ సమీపిస్తున్న తరుణంలో పట్టణంలో ఇజ్రాల అగడాలనుతాము తట్టుకోలేక పోతున్నాము న్యాయం చేయాలని కోవెలకుంట్ల వ్యాపార దుఖాణాల సముదాయల యజమాణులు సిఐ హనుమంతునాయక్‌ను అశ్రయించారు.ఇక 15, 20 రోజుల్లో దసరా పండుగ ఉత్సవాలు అరంభము అవుతున్నాయి. దీనితో ఇజ్రాలు రోడ్ల మీద ఉండటము మాని పట్టణాల్లోని వ్యాపారుల వద్దకు వచ్చి దసరా మామూలుఇవ్వాలని డిమాండు చేస్తున్నారు. అయితే ఈ ఇజ్రాలు అందరు కలిసి ఒకే బ్యాచీగా కాకుండా రెండు,మూడుగంపులు వస్తున్నాయి. ప్రతి గుంపులు రూ 3000. రూ 4000 ఇవ్వాలని డిమాండు చేస్తున్నారని కోవెలకుంట్ల వ్యాపారులందరు కలిసిమంగళవారం రాత్రి సిఐ హనమంతునాయక్‌ను వద్ద మొరపెట్టుకున్నారు. దీనితో అయన ఇజ్రాలనుపిలిపించారు. ఇటు వ్యాపారులు అటు ఇజ్రాలతో సర్కిల్ కార్యాలయం కిక్కిరిసి పోయింది.



అనంతరము సిఐ వ్యాపారులు, ఇజ్రాలతో మూడుదఫాలుగా చర్చలు జరిపారు.ఎట్టకేలకు ఇరువురి ఓప్పించి ఎవరిని డిమాండు చేయరాదు, వారు ఇచ్చినంత తీసుకుని వెళ్లాలని అలా క్కా పోతే ఎవరైన పిర్యాదు చేస్తే జైలుకు పంపుతామని ఇజ్రాలను హెచ్చరించడము వారు దానికిఓప్పుకోవడము జరిగింది.దీనితో వ్యాపారులు ఊపిరి పీల్చుకుని సిఐకి దాన్యవాదాలు చెప్పారు.

# రైతులకు సేవ చేసేందుకే.. మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి తీసుకున్నా..

**- మంత్రాలయం మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా నర్సారెడ్డి ప్రమాణస్వీకారం..**
**- భారీగా తరలి వచ్చిన పార్టీ శ్రేణులు..**
**- ముఖ్య అతిథిగా హాజరైన ఇంచార్జీ రాఘవేంద్రరెడ్డి..**





**కోసిగి, సెప్టెంబరు 2, ప్రభాతవార్త**
పార్టీ కోసం కష్టపడే విధేయులకు తప్పకుండా పదవులు వరిస్తాయని ఇందుకు నిదర్శనమే చింతలగేని నర్సారెడ్డికి మార్కెట్‌యార్డు చైర్మన్ పదవి రావడం అని మంత్రాలయం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జీ రాఘవేంద్రరెడ్డి అన్నారు.. మంత్రాలయం నియోజకవర్గమార్కెట్ యార్డు చైర్మన్‌గా చింతలగేని నర్సారెడ్డి ప్రమాణాస్వీకారం మంగళవారం అట్టహాసంగా జరిగింది.. నియోజకవర్గ పరిధిలోని కోసిగిలో ఏర్పాటు చేసిన మార్కెట్ యార్డుకు సంబందించి 11 మంది డైరెక్టర్లుగా, నర్సారెడ్డి చైర్మన్‌గా, వైస్ చైర్మన్‌గా పెద్దకడబూరుకు చెందిన బొగ్గుల తిక్కన్నలతో ప్రమాణా స్వీకారం చేయించారు..ఈ కార్యక్రమానికి మంత్రాయం టీడీపీ ఇంచార్జీ రాఘవేంద్రరెడ్డి, బిజేపి ఇంచార్జీ నల్లగౌన్ విష్ణువర్ధన్‌రెడ్డి, తుంగభద్ర ప్రాజెక్టు చైర్మన్ టిప్పు సుల్తాన్‌లు ముఖ్య అతిధిలుగా హాజరయ్యారు.. అంతకు ముందుగా కోసిగి వాసులకు ఇలవేల్పు అయిన శ్రీ రేణుకా ఎల్లమ్మ గుడిలో పూజలు నిర్వహించి అక్కడి నుండి భారీ డప్పులతో కదిలి అదే దారి వెంబడి పూల జల్లులతో స్వాగతం పలికారు..నేరుగా మార్కెట్ యార్డు కార్యాలయం చేరుకుని అక్కడ చైర్మన్‌గా తొలి సంతకం చేయడం జరిగింది..ఈ కార్యక్రమానికి భారీగా పార్టీ శ్రేణుల తరలి వచ్చారు..అనంతరం యార్డు చైర్మన్‌తో కమిటి కార్యదర్శి ప్రమాణ స్వీకారం చేయించారు..అలాగే మిగత డైరెక్టర్లతో కూడా ప్రమాణా స్వీకారం చేయించారు.ఈ సందర్భంగా జక్కనగేని వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మంత్రాలయం టీడీపీ ఇంచార్జీ నల్లగౌను రాఘవేంద్రరెడ్డిమాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రైతుల పక్షపాతి అని, రైతు సంక్షేమమే రాష్ట్ర సంక్షేమమని భావించే వాడనా న్నరు..ఇందుకోసమే రైతు బిడ్డ అయిన చింతలగేని నర్సారెడ్డికి ఈ మార్కెట్ యార్డు చైర్మన్ పదవిని కట్టబెట్టడం జరిగిందన్నారు..ఈ మార్కెట్‌ను అభివృద్ధి చేయాల్సిన బాధ్యత యువరైతు నర్సారెడ్డిపై ఉందన్నారు..అనంతరం చైర్మన్ చింతలగేని నర్సారెడ్డి మాట్లాడుతూ పార్టీలో తన కృషిని గుర్తించి ఎంతో నమ్మకంతో ఇంచార్జీ రాఘవేంద్రరెడ్డి ఈ పదవిని తనపై మోపాడని, ఆయననమ్మకాన్ని వమ్ము చేయనన్నారు.. ముఖ్యంగా రైతులకు సేవ చేసేందుకే ఈ మార్కెట్ యార్డు చైర్మన్ పదవిని చేపట్టడం జరిగిందన్నారు..ఎంతో కాలంగా ఉపయోగంలో లేని ఈ మార్కెట్ యార్డును అభివృద్ధి చేసి రైతులు ఇక్కడే తమ పంటలను విక్రయించేలా చర్యలు తీసుకుంటానన్నారు..కోసిగి మండలంతో పాటు నియోజకవర్గంలోని అని న మండలాల్లో ఎక్కువ శాతం రైతులుఉన్నారని వారు పండించే పంటలను అమ్ముకోవడం వ్యయప్రయాసాల కోర్చి ఎంతో దూరంగా వెళ్తున్నారని, ఇకపై అలా జరగకుండాఈ మార్కెట్‌లోనే క్రయ, విక్రయాలు జరిగేలా అధికారుల సహకారంతో కృషి చేస్తానన్నారు..ముఖ్యంగా రైతులు బాగుండాలన న్నదే తనలక్ష్యమని వారి శ్రేయస్సు కోసమే ఈ పదవిని తీసుకున్నటు ్ల చెప్పారు.. అనంతరం చైర్మన్ చింతలగేని నర్సారెడ్డిని గజమాలతోఘనంగా సత్కరించారు.. ఈ కార్యక్రమంలో రైతు విభాగం రాష్ట్ర ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి, కోసిగి నాయకులు ముత్తారెడ్డి, రామిరెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షులు అయ్యన్న, మాజీ జెడ్పిటీసీ తోవి రామకృష్ణ, వక్రాణి వెంకటేశ్వర్లు, మాణిక్యరాజు, అడ్వకేట్‌వీరేష్, ఎల్ఎల్‌సి అధ్యక్షులు అనంతసేనరెడ్డి, తాయన్న, మాలపల్లి లక్ష్మయ్య, చావిడి వెంకటేష్, వివిధ గ్రామాల పార్టీ శ్రేణులు,జ్ఞానేష్, కార్యకర్తలు భారీగా మోహరించారు..

# పంతం నీదా.. నాదా..!

**: టిడిపి మండల అధ్యక్ష పదవి పై త్రిముఖ పోటీ..**
**: తమ అనుచరులను అధ్యక్ష పీఠంపై కూర్చో పెట్టేందుకు నేతలు పట్టు**







**పెదకడబూరు సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :**
మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్ష పదవి కోసం తెలుగుదేశం పార్టీలో త్రిముఖ పోటీ నెలకొంది ఎన్నడు లేనివిధంగా అధ్యక్ష పీఠంపై పలువురు నాయకులు కన్నేశారు మంత్రాలయం నియోజకవర్గం లో ఇప్పటికే మంత్రాలయం కోసిగి మండలాలకు టిడిపి అధిష్టానం నూతన అధ్యక్షులను ప్రకటించింది రెండు మూడు రోజుల్లోనే పెద్దకడుబూరు కౌతాళం మండలాలకు కొత్త అధ్యక్షులను ప్రకటించే అవకాశం ఉందని సమాచారం మండల టిడిపి అధ్యక్ష పదవిని దక్కించుకునేందుకు టిడిపిలో మూడు వర్గాల నుంచి ముగ్గురు నాయకులను రంగంలోకి దింపారు టిడిపి ఇంచార్జ్ రాఘవేందర్ రెడ్డి తరపున ప్రస్తుతము టిడిపి అధ్య క్షులుగా కొనసాగుతున్న బసలదొడ్డి ఈరన్న అతని కుమారుడు డి మల్లికార్జున దరఖాస్తు వేయగా టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి వర్గం నుండి టిడిపి మండల ప్రధాన కార్యదర్శి గా ఉన్న చిన్నకడబూరు గ్రామానికి చెందిన దశరథ రాముడు దరఖాస్తు వేయగా టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమకాంత్ రెడ్డి వర్గం నుండి టిడిపి పెద్దకడబూరు మండల టౌన్ అధ్యక్షులుగా ఉన్న కురవ మల్లికార్జున లు విజయవాడ కు వెళ్లి పార్టీ కేంద్ర కార్యాల యంలో దరఖాస్తులు వేయడంతో టిడిపి మండల అధ్యక్ష పీఠం హీటెక్కింది తమ అనుచరులను అధ్యక్ష పీఠంలో కూర్చో పెట్టేందుకు ముగ్గురు నేతలు టిడిపి అధిష్టానం పై ఒత్తిడి తెస్తున్నట్లు తెలుస్తుంది ఇప్పటికే నామినేట్ పదవులపై ఆధిపత్యం చూపించుకున్న నేతలు పార్టీ పదవులపై కూడా తమ పంతం నెగ్గించు కొనేందుకు సిద్ధమయ్యారు ముగ్గురు నేతల ప్రతిపాదనలపై టిడిపి ప్రతిష్టానం ఎవరి వైపు మొగ్గు చూపుతుందోనని టిడిపి కార్యకర్తలు ఉత్కంఠంగా ఎదురుచూస్తు న్నారు ఇప్పటిదాకా మండల అధ్యక్షుడుగా కొనసాగుతున్న బసలదొడ్డి ఈరన్న నే మండల అధ్యక్షుడిగా కొనసాగిస్తారా లేకపోతే అతని కుమారుడు తెలుగు యువత నాయకుడు మల్లికార్జునకు అప్పగిస్తారా ? అలా కాకపోతే కొత్తవారికి అవకాశం ఇస్తారా ? అనే దానిపై టిడిపి సర్కిల్లో జోరుగా చర్చ జరుగుతుంది టిడిపి మండల నూతన అధ్యక్షుడు పై టిడిపి అధిష్టానం రెండు మూడు రోజుల్లోనే క్లారిటీ ఇచ్చే అవకాశం ఉందని సమాచారం ఏది ఏమైనా టిడిపి అధ్యక్ష పదవికి ఎవరు ఎంపికైన పార్టీని బలోపేతం చేసి కష్టపడిన కార్యకర్తలకు న్యాయం చేయాలని పార్టీకి పూర్వవైభం తీసుకురావాలని పలువురు టిడిపి కార్యకర్తలు కోరుకుంటున్నారు

## హెడ్ నర్సులతో సమీక్షా..

**: ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు**

**కర్నూల్ హాస్పిటల్ సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :**
కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ఈ రోజు హెడ్ నర్సులతో సమీక్షా సమావేశం నిర్వహించి ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు తీసుకోవలసిన చర్యలపై చర్చించారు. సమీక్షా సమావేశంలో నర్సింగ్ సిబ్బంది విధులు, రోగుల పట్ల ప్రవర్తన, ఔషధాల పంపిణీ, శుభ్రత, మరియు అత్యవసర పరిస్థితులలో అనుసరించవలసిన చర్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. వైద్యశాలలో రోగుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో, ప్రతి రోగికి సమయా నుకూలమైన సేవలు అందించే విధంగా హెడ్ నర్సులకు సూచనలు అందజేశారు. అలాగే, ఆసుపత్రి నిర్వహణలో మెరుగుదల, పారిశుద్ధం మరియు శుభ్రత పై ఆసుపత్రి సిబ్బంది దృష్టి సారించాలని నిర్ణయించారు. సమావేశంలో ఆసు పత్రికి వచ్చే ప్రతి పేషెంట్‌తో మర్యాదపూర్వకంగా మాట్లాడి, వారికి మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా హెడ్ సిస్టర్లు ప్రత్యేక బాధ్యత వహించాలి అని అన్నారు.రోగులకు సేవలందించే టప్పుడు సానుభూతి, మర్యాద, శ్రద్ధ చూపడం నర్సింగ్ సిబ్బందికి అత్యం త ముఖ్యమని పేర్కొన్నారు. రోగుల అవసరాలను గమనించి సమయానుకూలంగా చికిత్స అందించేం దుకు నర్సింగ్ సిబ్బందికి దిశానిర్దేశం చేశారు ఆసుపత్రికి వచ్చే పేషెంట్లకు నర్సింగ్ సిబ్బంది మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తేనే ప్రజలకు నిజమైన మెరుగైన వైద్య సేవలు అందుతాయి అని అన్నారు. డిప్యూటీ సూపరింటెండెంట్, డా.శ్రీరా ములు, ఇంచార్జ్ సిఎస్ఆర్ఎంఒ, డా.వెంకటరమణ, డిప్యూటీ సిఎస్ఆర్ఎంఒ, డా.పద్మజ, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కిరణ్ కుమార్, నర్సింగ్ సూపరింటెండెంట్, శ్రీమతి.సావిత్రి బాయి, మరియు నర్సింగ్ హెడ్ సిస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వర్గీయ డాక్టర్ వైయస్ఆర్ వర్ధంతి



**బనగానపల్లె, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:**
రాష్ట్ర మాజీముఖ్యమంత్రి, స్వర్గీయ డాక్టర వైయస్ రాజశేఖర్‌రెడ్డి 16వ వర ్ధంతిని వైసీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అదేశాల మేరకు వైయస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళ్లు అర్పించిన బనగానపల్లె నియోజకవర్గం వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సిద ్ధరెడ్డి రాంమోహన్‌రెడ్డి, మండల వైసీపీ అధ్యక్షులు సన్నల జనార్థన్‌రెడ్డి, వైసీపీ రాష్ట్ర మైనార్టీ విభాగం కార్యదర్శి అత్తార్ జాయిద్ వుశేన్, వైసీపీ రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి అంబటి రవికుమార్‌రెడ్డి, యాగంటి దేవస్థానం మాజీ చైర్మన్ తోట బుచ్చిరెడ్డి, పాపిరెడ్డి రామసుబ్బారెడ్డి, 3వ వార్డు గ్రామ పంచాయితీ మెంబర్ కుమ్మరి సురేష్, పాపిరెడ్డి సుదర్శన్‌రెడ్డి, గడ్డం వెంకటేశ్వర్‌రెడ్డి, అమీర్, సయ్యద్, హైదర్, అబ్బాస్, ఆటోనగర్ అబేద్ వుశన్, గౌండ కంబగిరి స్వామి, గౌండా మహబూబ్ బాషా, తెలుగు మద్దయ్య, కరీమ్, గౌస్‌పీర్, అమీర్‌బాషా, అహమ్మద్ వుశేన్, ఖాజా, వైసీపీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మాజీ సి.యం.వై.యస్.రాజశేఖర్‌రెడ్డి ఘన నివాళీలు



**నందికొట్కూరు,సెప్టెంబరు 2,ప్రభాతవార్త:**
రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్.వై.యస్.రాజశేఖర్‌రెడ్డి 16వ వర్ధంతి పురస్కారించుకని నియోజకవవర్గం వైకాపా సమన్వయకర్త డాక్టర్.దారా సుధీర్ ఆధ్వర్యంలో వై.యస్.ఆర్. విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో దారా మాట్లాడుతు నిరంతరం ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచేలా బడుగు బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలు చేపట్టిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. అనంతరం ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు,బ్రెడ్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన టీడీపీ ఇన్‌చార్జి

**- ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తా**
**- ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్**



**ఆలూరు, సెప్టెంబరు02, ప్రభాతవార్త;**
ఆలూరులోని టీడీపీ కార్యాలయం వద్ద మంగళవారం టీడీపీ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్ సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన రూ.17.64 లక్షల చెక్కులను 31 మంది బాధితులకు అందించారు. ఈ సందర్భంగా టీడీపీ ఇన్‌చార్జి మాట్లాడుతూ పేదల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. హృద్రోగ సమస్యలతో బాధపడుతున్న వారు సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రజలకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సేవలందిస్తానని తెలిపారు. సమస్యలు ఉన్న ప్రజలు నేరుగా తనదృష్టికి తీసుకొస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ఐటీడీపీ నాయకులు, టీఎన్ఎస్ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ భీరప్ప స్వామి దేవాలయ నిర్మాణం నకు 25,000 విరాళం

**కర్నూలు ఆగస్టు 2 : ప్రభాతవార్త ప్రతినిధి :**
కర్నూలు జిల్లా కురువ సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని పెద్దపాడు రోడ్డులోని ఏ. పి.ఆదర్శ పాఠశాల పక్కన నిర్మాణం లో ఉన్న శ్రీ భీరప్ప స్వామి దేవాలయ నిర్మాణం నిమిత్తం నంద్యాల జిల్లా వెలుగోడు మండలం,వెల్పనూరు గ్రామం నకు చెందిన కీ. శే.కొల్లి తిరుపాల్ కుమారుడు శ్రీ కొల్లి శివ రూ. 25,000 నగదును మంగళవారం విరాళంగా కర్నూలు జిల్లా కురువ సంఘం అధ్యక్షులు పత్తికొండ శ్రీనివాసులు అసోసియేట్ అధ్యక్షులు గుడిసె శివన్న ప్రధాన కార్యదర్శి రంగస్వామి ,పాల సుంకన్న వెంకటేశ్వర్లు ధనుంజయ కె.కిష్టన్న కె సి నాగన్న కోత్తపల్లి దేవేంద్ర తవుడు శ్రీనివాసులు తిరుపాల్ దివాకర్ ఎల్లయ్య పుల్లన్న కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. కే.రంగస్వామి గుడిసె శివన్న మాట్లాడుతూ దేవాలయ నిర్మాణం, కమ్యూనిటీ హాల్ మరియు విద్యార్థుల హాస్టల్ నిర్మాణమునకు దాతలు ముందుకు వచ్చి విరాళాలను ఇవ్వాలని పిలుపునిచ్చారు.